



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక　PEN POWER TELUGU DAILY　ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11　సంచిక : 301　పేజీలు :12　సంపాదకులు : గంట్యాడ అప్పారావు　ప్రచురణ : ఒంగోలు　సోమవారం 7 జూలై 2025　వెల : 5/-రూ॥

VOLUME :11　ISSUE : 301　PAGES :12　EDITOR : GANTYADA APPARAO　PUBLISHED :ONGOLE　MON 7 JULY 2025　PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




## నాకు ఒక్క రోజు హోంమినిస్టర్ పదవి ఇస్తే రెడ్ బుక్ కాదు...

# అంతా బ్లడ్ బుక్కే!

- అమెరికాలో తానా 24వ మహాసభలు
- హాజరైన రఘురామ
- ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ స్పీకర్

పెన్ పవర్ డెస్క్:అమెరికాలో నిర్వహించిన తానా 24వ ద్వైవార్షిక మహాసభల్లో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనదైన శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక్కరోజు గనుక మిమ్మల్ని రాష్ట్ర మంత్రిగా చేస్తే మీరు ఏ శాఖలు కోరుకుంటారు? అని కార్యక్రమ యాంకర్ మూర్తి ప్రశ్నించారు. అందుకు రఘురామ బదులిస్తూ, రోజులో 8 గంటలు తనను మంత్రిగా చేస్తే 6 గంటలు హోంమంత్రిగా, మిగతా 2 గంటలు వైద్య ఆరోగ్య మంత్రిగా పనిచేస్తానని అన్నారు.

మీరు హోంమంత్రి అయితే రెడ్ బుక్ అమలు చేస్తారా అని యాంకర్ మూర్తి అడగ్గా... తన వద్ద రెడ్ బుక్ ఉండదని, అది వేరే వాళ్ల వద్ద ఉందని రఘురామ బదులిచ్చారు. అయితే, తనదగ్గర బ్లడ్ బుక్ ఉందని స్పష్టం చేశారు. గతంలో తనపై జరిగిన అరాచకాల తాలూకు రక్తపు చారలు తనకు ఇంకా గుర్తున్నాయని రఘురామ అన్నారు. ఆ విధంగా తాను బ్లడ్ బుక్ తో ముందుకెళతానని తెలిపారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తోంది.

## నేడు నెల్లూరులో మంత్రి లోకేశ్ పర్యటన..

- ప్రసిద్ధ బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు హాజరు
- వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ప్రారంభించనున్న లోకేశ్
- నెల్లూరు సిటీ నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం
- ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు కార్యక్రమాలతో బిజీబిజీగా మంత్రి



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఐటీ, మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన నెల్లూరు నగరంలో జరిగే ప్రసిద్ధ బారాషహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొననున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన

వివరాలు 2లో..

## పొన్నూరు దాడి ఘటనపై వైసీపీ రాజకీయ కుట్ర

- ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతీయడమే వారి లక్ష్యం
- దాడి రోజు కాపు కాసిన వైసీపీ వర్గీయులు
- టీడీపీ నేతలు బాబురావు, అశోక్‌పై దాడికి పన్నాగం
- పోలీసుల మాట కాదని ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు
- ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర సంచలన ఆరోపణలు



పెన్ పవర్ డెస్క్:పొన్నూరులో జరిగిన దాడి ఘటనను వైసీపీ ఉద్దేశపూర్వకంగా రాజకీయం చేస్తోందని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వంపై బురద చల్లి, అప్రతిష్ఠ పాలు చేసేందుకే వైసీపీ ఈ విధంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఈ ఘటన వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని నరేంద్ర అన్నారు. దాడికి గురైన నాగమల్లేశ్వరరావుపై దాడి జరిగిన రోజు, ఆ ప్రాంతంలో వైసీపీ కార్యకర్తలు కాపు కాశారని ఆయన ఆరోపించారు. నిజానికి టీడీపీ నేతలు బండ్లమూడి బాబురావు, అశోక్‌లపై దాడి చేయడమే వారి అసలు ప్రణాళిక అని, ఈ మేరకు వైసీపీ వర్గీయులు కుట్ర పన్నారని తెలిపారు.దాడి జరిగిన తర్వాత గాయపడిన వ్యక్తిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని పోలీసులు ప్రయత్నించారని, అయితే వైసీపీ నేతలు కావాలనే అడ్డుపడి ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారని ధూళిపాళ్ల వివరించారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకుని లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు.

## మాజీ సీజేఐ చంద్రచూడ్ అధికారిక నివాసాన్ని వెంటనే ఖాళీ చేయించండి

- మాజీ సీజేఐ బంగ్లా వివాదం.. ఖాళీ చేయించాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు లేఖ
- పదవీ విరమణ తర్వాత గడువు ముగిసినా నివాసం వీడని వైనం
- ప్రత్యేక అవసరాలున్న కుమార్తెల వల్లే ఆలస్యమైందని చంద్రచూడ్ వివరణ
- ప్రత్యామ్నాయ వసతి సిద్ధమవగానే మారిపోతానని స్పష్టీకరణ




పెన్ పవర్ డెస్క్:భారత న్యాయవ్యవస్థలో మునుపెన్నడూ లేని విధంగా ఒక అసాధారణ పరిణామం చోటుచేసుకుంది. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్, పదవీ విరమణ తర్వాత కూడా అధికా రిక నివాసాన్ని ఖాళీ చేయకపోవడంతో

వివరాలు 2లో..

## పాశమైలారం పేలుడు ఘటన.. 41కి చేరిన మృతుల సంఖ్య

- పాశమైలారం సిగాచీ పేలుడు ఘటనలో పెరిగిన మృతుల సంఖ్య
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి
- మృతుల సంఖ్య 41కి చేరినట్లు అధికారుల వెల్లడి
- ఇప్పటి వరకు లభ్యం కాని 9 మంది ఆచూకీ
- కొనసాగుతున్న శిథిలాల తొలగింపు పనులు



పెన్ పవర్ డెస్క్:సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమ లో జరిగిన ఘోర అగ్నిప్రమాద ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరినట్లు అధికారులు తెలిపారు. ఈ పరిణామం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే.. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జితేందర్ అనే వ్యక్తి ఆదివారం మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగింది. మరోవైపు, శిథిలాల కింద లభించిన

వివరాలు 2లో..

## సుపరిపాలనలో తొలి అడుగు... కూటమి ప్రభుత్వ ఘనతలను ప్రజలకు వివరించిన మంత్రి ఆనం

- ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన
- సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకం
- ప్రభుత్వ తొలి ఏడాది సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తున్న మంత్రి
- సూపర్ సిక్స్ హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ
- అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి హామీల అమలు త్వరలోనేనని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, ఆడబిడ్డ నిధి వంటి కీలక హామీలను కూడా నెరవేరుస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనా రాయణ రెడ్డి స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

## హిమాచల్‌లో ఆగని వర్ష బీభత్సం.. 75 మంది మృతి.. రెడ్ అలర్ట్ జారీ

- హిమాచల్ ప్రదేశ్‌ను ముంచెత్తుతున్న భారీ వర్షాలు
- ఒక్క మండి జిల్లాలోనే 75 మంది మృత్యువాత
- రాష్ట్రవ్యాప్తంగా 240కి పైగా రహదారులు మూసివేత
- పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ
- సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఐటీబీపీ బృందాలు



పెన్ పవర్ డెస్క్:హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రకృతి ప్రకోపా నికి మండి జిల్లాలో మృతుల సంఖ్య 75కు చేరడం తీవ్ర విషాదాన్ని నింపింది. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వానల కారణంగా కొండ చరియలు విరిగిపడుతుండగా, మెరుపు వరదలతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ విపత్తు కారణంగా రాష్ట్రంలో 240కి పైగా రహదారులు

వివరాలు 2లో..

## దలైలామా భారత్ లో ఉండడం మా అదృష్టం

- ధర్మశాలలో దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు
- పాల్గొన్న కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
- వారసుడి ఎంపికపై చైనాకు భారత్ గట్టి హెచ్చరిక
- దలైలామా సంస్థ నిర్ణయానికే కట్టుబడి ఉంటామని స్పష్టీకరణ
- తమ ఆమోదంతోనే ఎంపిక జరగాలంటున్న చైనా
- బయటి జోక్యాన్ని తిరస్కరించిన దలైలామా

పెన్ పవర్ డెస్క్:టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో చైనాకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ విష యంలో బయటి శక్తుల జోక్యాన్ని సహిం చేది లేదని, దలైలామా సంస్థ తీసుకునే నిర్ణయానికే తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

వివరాలు 2లో..



## బ్రెజిల్‌లో మోదీకి ఆధ్యాత్మిక స్వాగతం.. గణేశ మంత్రంతో స్వాగతం పలికిన కళాకారులు



పెన్ పవర్ డెస్క్:బ్రిక్స్ దేశాల 17వ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి అక్కడ ఒక అపూర్వ, ఆధ్యాత్మిక స్వాగతం లభించింది. రియో డి జనీరో నగరంలో విమానం దిగిన ప్రధానికి, స్థానిక సంగీత కళాకారులు

వివరాలు 2లో..

- బ్రిక్స్ సదస్సు కోసం బ్రెజిల్ చేరుకున్న ప్రధాని మోదీ
- రియోలో 'ఓం గం గణపతయే నమః' మంత్రంతో ఘన స్వాగతం
- స్థానిక కళాకారుల ప్రదర్శనకు ప్రధాని మోదీ ముగ్ధులు
- ప్రతి కళాకారుడినీ అభినందించిన ప్రధాని
- మోదీని కలవడం జీవితంలో మర్చిపోలేమన్న కళాకారులు
- నాలుగు రోజుల పాటు బ్రెజిల్‌లో కొనసాగనున్న ప్రధాని పర్యటన

## సిద్ధరామయ్య క్షమాపణలు చెప్పాల్సిందే

- హాసన్ జిల్లా మరణాలకు కొవిడ్ టీకాలే కారణమని సీఎం అనుమానం
- దర్యాప్తులో టీకాలకు, మరణాలకు సంబంధం లేదని తేల్చిన నిపుణులు
- సీఎం సిద్ధరామయ్య ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్
- సీఎం వ్యాఖ్యలు బాధ్యతారహితమన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి
- మోదీపై అక్కసుతోనే కాంగ్రెస్ నిరాధార ఆరోపణలు చేస్తోందని విమర్శ
- మేడిన్ ఇండియా వ్యాక్సిన్లను అప్రతిష్టపాలు చేసే కుట్ర అని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:కొవిడ్ టీకాల వల్లే గుండెపోటు మరణాలు సంభవిస్తున్నా యం టూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం

వివరాలు 2లో..

# మాజీ సీజేఐ చంద్రచూడ్ అధికారిక నివాసాన్ని వెంటనే ఖాళీ చేయించండి

- మొదటి పేజీ తరువాయి

సుప్రీం కోర్టు యంత్రాంగం తీవ్రంగా స్పందించింది. గడువు ముగిసినా ఆయన ఇంకా అక్కడే ఉంటున్నారని, ఆ బంగ్లాను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాసింది. వివరాల్లోకి వెళితే.. ఢిల్లీలోని కృష్ణ మీనన్ మార్గ్‌లో ఉన్న 5వ నంబర్ బంగ్లాను భారత ప్రధాన న్యాయమూర్తికి కేటాయిస్తారు. 2024 నవంబర్‌లో పదవీ విరమణ చేసిన జస్టిస్ చంద్రచూడ్, ఇప్పటికీ అదే బంగ్లాలో నివాసం ఉంటున్నారు. నిబంధనల ప్రకారం పదవీ విరమణ తర్వాత ఆరు నెలల గడువు ఈ ఏడాది మే 10తోనే ముగిసింది. ప్రత్యేక అనుమతితో మే 31 వరకు పొడిగించినా ఆయన బంగ్లాను ఖాళీ చేయలేదు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు యంత్రాంగం జులై 1న కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. "జస్టిస్ చంద్రచూడ్ నుంచి బంగ్లాను తక్షణమే స్వాధీనం చేసుకోండి. ఆయనకు ఇచ్చిన అనుమతి గడువు ముగిసింది" అని ఆ లేఖలో స్పష్టంగా పేర్కొంది. ఈ వివాదంపై జస్టిస్ చంద్రచూడ్ స్పందించారు. తప్పనిసరి వ్యక్తిగత కారణాల వల్లే ఆలస్యమైందని, ఈ విషయం సుప్రీంకోర్టు యంత్రాంగానికి కూడా తెలుసని ఆయన వివరించారు. "నాకు ప్రత్యేక అవసరాలున్న ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారి ఆరోగ్య పరిస్థితి (నెమాలిన్ మయోపతి) కారణంగా వారికి అనువైన ఇల్లు చూసుకోవడానికి కొంత సమయం పట్టింది. ప్రభుత్వం నాకు ప్రత్యామ్నాయ వసతి కేటాయించింది. కానీ ఆ ఇల్లు చాలాకాలంగా మూసి ఉండటంతో

మరమ్మతులు జరుగుతున్నాయి. అవి పూర్తయిన మరుక్షణమే నేను మారిపోతాను" అని ఆయన తెలిపారు. తాను అత్యున్నత పదవిలో పనిచేశానని, తన బాధ్యతలు తనకు పూర్తిగా తెలుసని జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. మరికొన్ని రోజుల్లోనే ఈ సమస్య పరిష్కారమవుతుందని ఆయన హామీ ఇచ్చారు. అయితే, సుప్రీంకోర్టు పరిపాలన విభాగం స్వయంగా ఒక మాజీ సీజేఐ నివాసం ఖాళీ చేయించడం కోసం ప్రభుత్వానికి లేఖ రాయడం మాత్రం ఇదే ప్రథమం కావడంతో ఈ విషయం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఎడిటర్ వ్యూ

# గుండె ఆరోగ్యం నిర్లక్ష్యం చేస్తే.. తీరని నష్టం తప్పదు

మై హార్ట్ ఈజ్ బీటింగ్.. అదోలా..ఈ పాట గుర్తుందా.. ఇది ప్రేమలో ఉన్న యూత్?కి కనెక్ట్? అయ్యేలా రాశారు. అందరూ అలానే ఆస్వాదించారు కూడా. అయితే కొన్ని సందర్భాల్లోఈ లిరిక్?ని వాడితే.. 'ఏమయిందో కాస్తచూపించుకోరా..' అంటూ ఫ్రెండ్స్ తమాషా పట్టిస్తుంటారు. అయితే అదే ఇప్పుడు నిజమవుతుంది అంటే నమ్ముతారా? యంగ్?ఏజ్?లో ఉన్నా.. హెల్త్ విషయంలో ఏదైనా అనుమానించదగ్గ సమస్య అనిపిస్తే.. కచ్చితంగా చెకప్ చేయించుకోవాల్సిందే'అంటున్నారు ఎక్స్‌పర్ట్స్.

మొన్నటికి మొన్న జూన్ 28న.. ప్రముఖ నటి, మోడల్, బిగ్?బాస్ ఫేం షెఫాలీ జరివాలా 42 ఏండ్ల వయసులో గుండెపోటుతో మరణించింది. ఈ సంఘటనకు ముందు.. వ్యాపార వేత్త సంజయ్ కపూర్ జూన్ 13న, 53 ఏండ్ల వయసులో గుండెపోటుకు గురయ్యారు. అలాగే గతంలో 46 ఏండ్లలో పునీత్ రాజ్ కపూర్, 40 ఏండ్లకు సిద్ధార్థ్? శుక్లా, 35 ఏండ్ల వయసులో చిరంజీవి సర్జా.. ఇలా ఎంతోమంది ఫేమస్ సెలబ్రిటీలు గుండె పోటు వల్ల మరణించారు. ఈ వార్తలు చదవడానికి, వినడానికి, చూడడానికి భయాందోళనలు కలిగిస్తున్నప్పటికీ.. ఇవి వాస్తవాలు. అయితే వీళ్లు సెలబ్రిటీలు కాబట్టి వాళ్ల గురించి ఎక్కువగా మాట్లాడుకుంటున్నాం. ఇంత చిన్న వయసులో ఎందుకిలా జరిగింది? అంటూ ఆరా తీస్తున్నాం. కానీ సామాన్యుల్లోనూ క్రికెట్ ఆడుతూ ఒకరు, జిమ్ చేస్తూ మరొకరు, రన్నింగ్ చేస్తూ.. ఇలా సడెన్?గా చనిపోయిన వార్తలు కూడా చూశాం. ఇన్ని తెలిసినా అదొక వార్తగా చదివి పక్కన పెట్టడం కరెక్ట్ కాదు. సమస్య చిన్నదైనా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు.కర్నాటకలో ఈ మధ్య కాలంలో గుండె పోటు కేసులు వెంటవెంటనే నమోదయ్యాయి. అలా సడెన్? డెత్ అయినవాళ్లలో చాలామంది యంగ్ ఏజ్ వాళ్లు ఉండడం ఆందోళనకరంగా మారింది. దీంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసుల గురించి లోతుగా స్టడీ చేయాలని ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. అయితే అసలు గుండె సమస్యల గురించి సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్? అమరేశ్? రావు మాటల్లో..

గుప్పెడు గుండె.. మన శరీరమంతా సజావుగా రక్త ప్రసరణ చేస్తుంది. అలాంటి గుండె ఆరోగ్యం నిర్లక్ష్యం చేస్తే.. తీరని నష్టం తప్పదు. రీసెంట్?గా 20 %-% 40 ఏజ్ గ్రూప్?లో ఎక్కువగా హార్ట్ ఎటాక్? కేసులు వస్తున్నట్టు తెలుస్తోంది. పక్క రాష్ట్రంలో ఇది కొవిడ్ వ్యాక్సిన్ వల్లేనని ప్రచారం జరుగుతోంది. కానీ.. అందులో నిజం లేదని తేలింది. అయితే ముఖ్యంగా ఇప్పుడు వస్తున్న కేసులు చూస్తే లైఫ్ స్టయిల్? మీద ఆధారపడి ఉన్నాయి. కొవిడ్ తర్వాత లైఫ్ స్టయిల్?లో చాలా మార్పులు వచ్చాయి. వాటిలో పాజిటివ్?గా చెప్పుకోవాల్సింది చాలామంది హెల్త్ మీద ఫోకస్ చేస్తున్నారు. మరి నెగెటివ్? ఏంటి అంటే.. కొవిడ్ తర్వాత చాలామంది స్మోకింగ్, డ్రింకింగ్, డ్రగ్స్ వంటి దురలవాట్లకు బానిసలయ్యారు. అలాగే బయటి ఫుడ్?, ప్రాసెస్డ్? ఫుడ్? ఆర్డర్ పెట్టుకుని తినడానికి అలవాటు పడిపోయారు. ఎక్సర్?సైజ్ చేయనివాళ్లు ఎక్కువ శాతం వీటికి అలవాటు పడినట్లు తెలుస్తోంది.

### మత్తు వదలకపోతే..

మరీ ముఖ్యంగా కొవిడ్ తర్వాత చాలామంది కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిసలయ్యారు. అందులో కొంతమంది 'జిమ్?కి వెళ్తున్నాం.. ఎక్సర్?సైజ్ చేస్తున్నాం.. డైట్ పాటిస్తున్నాం.. మాకేం కాదు..' అనుకుంటున్నారు. కానీ, మార్నింగ్ జిమ్ చేసి నైట్ కొకైన్ తీసుకోవడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. మత్తు పదార్థాలు కచ్చితంగా హార్ట్ ఎటాక్‌కు గురయ్యేలా చేస్తాయి. కాబట్టి వాటికి దూరంగా ఉంటేనే మంచిది.

అన్ని హెల్దీ హ్యాబిట్స్ ఉన్నా.. ఒక్క డ్రగ్స్ అలవాటు మానుకోకపోతే మాత్రం సడెన్ కార్డియాక్ అరెస్ట్‌కు నూటికి నూరు శాతం ఆస్కారం ఉంది అని పలు స్టడీల్లో, కేసుల్లోనూ తేలింది. అలాగే జిమ్‌కి వెళ్లి అన్‌హెల్దీ డైట్ పాటిస్తున్నా.. యంగ్‌గా కనపడడానికి డాక్టర్ సూచించని మందులు వాడడం వల్ల కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

కొవిడ్‌కుముందే..

కొవిడ్‌కు ముందే నిమ్స్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్‌తో కలిసి హార్ట్ ఎటాక్‌లపై రీసెర్చ్ చేశాం. దాంట్లో తేలింది ఏంటంటే.. 40 ఏండ్ల లోపు ఉన్న పేషెంట్స్ అందులో ఆల్రెడీ స్టంట్ వేయించుకున్నవాళ్లు, హార్ట్‌లో హోల్ ఉన్నవాళ్లను స్టడీ చేశాం. ఇండియాలో ఈ పర్టిక్యులర్ ఏజ్ గ్రూప్‌లోనే హార్ట్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఆ స్టడీలో చాలా తక్కువ మందికి డయాబెటిస్, ఒబెసిటీ, స్మోకింగ్, బీపీ చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయి. జన్యుపరంగా లేదా వంశపారంపర్యంగా ఎక్కువ వచ్చేందుకు అవకాశం ఉన్నట్టు తెలిసింది. కానీ పూర్తిస్థాయిలో ఇంకా స్పష్టత లేదు.

అయితే ఒక అమెరికన్ కార్డియాలజిస్ట్.. కూడా దీనిపై రీసెర్చ్ చేయాలని మొదట ఇండియన్ ఆరిజిన్ డాక్టర్స్?ని స్టడీ చేశారు. ఆ రీసెర్చ్?లో విదేశీయుల?తో పోలిస్తే.. ఇండియన్స్?లో సాధారణంగానే రక్తనాళాలు సన్నగా ఉంటాయని, అందువల్ల మనవాళ్లు ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులకు గురవుతున్నట్టు ఆయన తేల్చారు. వాస్తవంగా మన దేశంలో గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్ వంటివి ఎక్కువ. జన్యుపరంగా వచ్చేవి కూడా ఉంటాయి. కాబట్టి ఇవి గుండె సమస్యలకు దారి తీసేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.

### నిర్లక్ష్యం ఖరీదు..

యంగ్ ఏజ్‌లో ఏ ప్రాబ్లమ్ వచ్చినా బాడీ దాన్ని అధిగమించగలుగుతుంది. ఏమాత్రం హెల్త్ ఇష్యూస్ ఉన్నా.. నిర్లక్ష్యం చేయకూడదు. చిన్నప్పుడు ఫిట్స్ వచ్చింది.. ఆ తర్వాత రాలేదు కదా అని కొందరు. ఆస్తమా పెద్దయ్యాక లేదు కదా అని మరికొందరు. తినకపోవడం వల్ల కళ్లు తిరిగాయి.. తింటే సెట్ అవుతుందని, అప్పుడప్పుడు వచ్చే తలనొప్పే పెద్దగా పట్టించుకో నక్కర్లేదని అనుకుంటారు. అలాగే, ఎక్కువగా ఆయాస పడడం, ఇంతకుముందు చేసిన పని ఇప్పుడు చేయలేకపోవడం, అనూహ్యంగా బరువు పెరగడం లేదా తగ్గడం వంటి కొన్ని సమస్యలను చిన్నవే అనుకుని పెద్దగా పట్టించుకోరు. ఆ తర్వాత మళ్లీ ఏదైనా ప్రాబ్లమ్ వస్తుందా? లేక అది దీర్ఘకాలిక సమస్యకు సంకేతమా? అని ఆలోచించలే కపో తున్నారు. 'సమస్య చిన్నదే కదా' అని నిర్లక్ష్యం చేయకూడదు. అలాంటి వాటిని నిర్లక్ష్యం చేస్తే.. మున్ముందు దేనికైనా దారితీయొచ్చు. కాబట్టి బేసిక్ చెకప్?లు చేయించుకోవడం తప్పనిసరి. హార్ట్, బ్రెయిన్?కి సంబంధించిన సమస్యలను వెంటనే టెస్ట్ చేయించుకోవాలి. అప్పుడే ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైఫ్? హ్యాపీగా లీడ్ చేయొచ్చు.

### సడెన్ డెత్‌లకు కారణం

ప్రతి సడెన్ డెత్.. కార్డియాక్ డెత్ కాదు.. గుండెలో కొలెస్ట్రాల్ బ్లాకేజీ ఉండడం వల్ల కావొచ్చు. కొన్ని గుర్తించలేని వ్యాధులు లేదా అనారోగ్య సమస్యల వల్ల కూడా ఇలా జరగొచ్చు. కొన్ని పరిస్థితుల్లో రక్తనాళాలు చీలిపోవడం, గుండెలో రంధ్రం ఉన్నా గుర్తించకపోవడం, గుండె జబ్బు ముదిరిపోవడం వంటి కండిషన్స్?లో సడెన్ డెత్ అయ్యే ప్రమాదం ఉంటుంది.

### బేసిక్ టెస్ట్ అవసరం

ఈ మధ్య ప్రభుత్వం చొరవతో స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ వంటివి చేస్తున్నారు. ఉద్యోగాల్లో చేరే ముందు ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం తప్పకుండా టెస్ట్?లు చేయించుకోవాలి. ఇప్పుడు నిజాం ఇనిస్టిట్యూట్?లో కూడా స్టూడెంట్స్?ని జాయిన్ ?చేసుకునే ముందు వాళ్లకు స్క్రీనింగ్ జరుగుతుంది. తద్వారా ఏదైనా అనారోగ్య సమస్య ఉన్నట్లయితే వెంటనే దాన్ని పరిష్కరించొచ్చు. అయితే చాలామంది ఏంటంటే.. టెస్ట్? చేస్తే ఏదో ఒక సమస్య ఉందని చెప్తారు అని భయపడిపోతుంటారు. అలాకాకుండా బేసిక్ ఫిట్?నెస్ టెస్ట్ చేయించుకోవడం వల్ల చాలా వరకు వ్యాధులను పసిగట్టొచ్చు.

### ఆరోగ్యంగా ఉండడమంటే..

'ఎక్సర్‌సైజ్, డైట్ చేస్తే చాలు.. ఆరోగ్యంగా ఉంటాం' అనుకుంటే పొరపాటు. అవి రెండే సరిపోవు.. మరికొన్ని అంశాలు కూడా బాగుండాలి. అవేంటంటే.. ఒత్తిడి లేకుండా ఉండాలి. మనశ్శాంతి, సంతోషం, సంతృప్తి, లైఫ్ వ్యాల్యూస్ తెలుసుకోవడం, ఫ్యామిలీ, ఫ్రెండ్స్ సపోర్ట్ వంటివన్నీ ఉంటేనే ఒక వ్యక్తి ఆరోగ్యంగా ఉండగలడు. – డాక్టర్ అమరేశ్ రావు మాలెంపాటిప్రొఫెసర్ అండ్ హెడ్? డిపార్ట్?మెంట్ ఆఫ్? కార్డియో థొరాసిక్ సర్జరీ, నిమ్స్, హైదరాబాద్?

# హిమాచల్‌లో ఆగని వర్ష బీభత్సం.. 75 మంది మృతి.. రెడ్ అలర్ట్ జారీ

- మొదటి పేజీ తరువాయి

పూర్తిగా మూతపడ్డాయి. వాటిలో అత్యధికంగా 176 రోడ్లు ఒక్క మండి జిల్లాలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. భారీ వర్షాలతో సహాయక చర్యలకు కూడా తీవ్ర ఆటంకం కలుగుతోందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఒక్క రోజులోనే 115 నుంచి 204 మిల్లీమీటర్ల అత్యంత భారీ వర్షపాతం నమోదైంది. ఇదిలా ఉండగా, వాతావరణ శాఖ రానున్న 24 గంటలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. కంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. చంబా, కంగ్రా, శిమ్లా, సిర్మౌర్ జిల్లాల్లో మెరుపు వరదలు సంభవించవచ్చని హెచ్చరించింది. మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసి, బలహీనమైన

కట్టడాల్లో నివసించవద్దని ప్రజలను కోరింది.ప్రస్తుతం ఐటీబీపీ దళాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) సహకారం కూడా తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ ప్రభుత్వానికి సూచించారు.

# నేడు నెల్లూరులో మంత్రి లోకేశ్ పర్యటన..

- మొదటి పేజీ తరువాయి

ఈ వేడుకకు హాజరుకానుండటంతో పార్టీ వర్గాలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. అధికారికంగా విడుదలైన పర్యటన వివరాల ప్రకారం, మంత్రి లోకేశ్ సోమవారం ఉదయం తన పర్యటనను ప్రారంభిస్తారు. ఉదయం 9 గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నెల్లూరు సిటీ నియోజకవర్గానికి చెందిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో, ఆ తర్వాత సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల మధ్య బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ కార్యక్రమంలో పాల్గొని, తన పర్యటనను ముగిస్తారు.

# సుపరిపాలనలో తొలి అడుగు... కూటమి ప్రభుత్వ ఘనతలను ప్రజలకు వివరించిన మంత్రి ఆనం

- మొదటి పేజీ తరువాయి

ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే తన ఏకైక లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆనం తన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఆదివారం సంగం మండలం కోలగట్ల గ్రామంలో ఆయన పర్యటించి, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడారు. తమ ప్రభుత్వ తొలి ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను, ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని వారికి వివరించారు. సుపరిపాలన అంటే ఏమిటో తమ ప్రభుత్వం చేతల్లో చూపిస్తోందని అన్నారు.

మంత్రి నిన్న కుప్పూరుపాడు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనంకు పార్టీ శ్రేణులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. జాతీయ రహదారి

నుంచి గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ పర్యటన ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు.

# పాశమైలారం పేలుడు ఘటన.. 41కి చేరిన మృతుల సంఖ్య

- మొదటి పేజీ తరువాయి

మరో మృతదేహం వివరాలను అధికారులు గుర్తించారు. ఈ ప్రమాదంలో గల్లంతైన మరో తొమ్మిది మంది ఆచూకీ ఇప్పటికీ లభించకపోవడం కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పేలుడు ధాటికి కుప్పకూలిన భవన శిథిలాలను తొలగించే పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. తమ వారి జాడ తెలియకపోవడంతో కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి.

# దలైలామా భారత్ లో ఉండడం మా అదృష్టం

- మొదటి పేజీ తరువాయి

హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఆదివారం జరిగిన దలైలామా 90వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

దలైలామా వారసుడిని బీజింగ్ ఆమోదించిన పద్ధతుల ప్రకారమే ఎంపిక చేయాలని, టిబెట్ సంబంధిత విషయాల్లో భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలని ఇటీవల చైనా విదేశాంగ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కిరణ్ రిజిజు చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చారు. "దలైలామా సంస్థ, దాని సంప్రదాయాలు, కట్టుబాట్ల ప్రకారం తీసుకునే ఏ నిర్ణయానికైనా మేం పూర్తిగా కట్టుబడి ఉంటాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది భక్తుల తరఫున నేను ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో రిజిజు మాట్లాడుతూ, "దలైలామా కేవలం ఒక ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు. ప్రాచీన విజ్ఞానానికి, ఆధునిక ప్రపంచానికి మధ్య ఆయనొక సజీవ వారధి" అని కొనియాడారు. 'ఆర్యభూమి'గా భావించే మన దేశంలో ఆయన ఉండటం

మనందరికీ ఆశీర్వాదమని పేర్కొన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా దలైలామా మాట్లాడుతూ, "మేం మా దేశాన్ని కోల్పోయి, భారత్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నప్పటికీ.. ఇక్కడి నుంచే ఎంతో మందికి సేవ చేయగలుగుతున్నాను. నా శ???? మేరకు జీవులకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశం" అని తెలిపారు. తన వారసుడిని, తాను స్థాపించిన భారత ఆధారిత 'గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్' ఎంపిక చేస్తుందని, ఇందులో బయటి శక్తుల జోక్యం ఉండదని దలైలామా ఇప్పటికే తేల్చిచెప్పడం గమనార్హం. షిమ్లా సమీపంలోని దోర్జిడాక్ మొనాస్టరీలో కూడా టిబెటన్ బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# కొనసాగుతున్న 'దలైలామా' వివాదం... మరోసారి చైనా నోట అదే మాట!

పునర్జన్మపై దలైలామాకు అధికారం లేదన్న చైనా

700 ఏళ్ల సంప్రదాయమని చైనా రాయబారి స్పష్టీకరణ

మతవిశ్వాసాల్లో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసిన భారత్

నిర్ణయం తీసుకునే హక్కు దలైలామాదేనన్న కేంద్ర మంత్రి రిజిజు

ఇది సాంస్కృతిక మారణహోమమేనని టిబెట్ ప్రవాస ప్రభుత్వం ఆరోపణ



టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా పునర్జన్మ అంశంపై మరోసారి వివాదం రాజుకుంది. ఈ విషయంలో దలైలామాకు ఎలాంటి అధికారం లేదని, ఆయనే తుది నిర్ణయం తీసుకోలేరని భారత చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా వైఖరిపై భారత ప్రభుత్వం, టిబెట్ ప్రవాస ప్రభుత్వం తీవ్రంగా స్పందించాయి.

టిబెటన్ బౌద్ధమతంలో 'లివింగ్ బుద్ధాల' పునర్జన్మ అనేది 700 ఏళ్లకు పైగా కొనసాగుతున్న ఒక చారిత్రక, మతపరమైన సంప్రదాయమని జు ఫెయిహాంగ్ తన ఎక్స్ ఖాతాలో తెలిపారు. ఈ వ్యవస్థను కొనసాగించాలా వద్దా అని నిర్ణయించే అధికారం 14వ దలైలామాకు లేదని ఆయన స్పష్టం చేశారు. చైనా చట్టాలు, మతపరమైన ఆచారాల ప్రకారమే పునర్జన్మ ప్రక్రియ జరగాలని చైనా విదేశాంగ శాఖ కూడా గతంలోనే తేల్చిచెప్పింది.

చైనా వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. మత విశ్వాసాలు, నమ్మకాలకు సంబంధించిన విషయాల్లో తాము జోక్యం చేసుకోబోమని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. అయితే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాత్రం దీనిపై భిన్నంగా స్పందించారు. దలైలామా పునర్జన్మ పూర్తిగా మతపరమైన అంశమని, దీనిపై నిర్ణయం తీసుకునే హక్కు కేవలం ఆయనకు, బౌద్ధ సంప్రదాయాలకు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఇతరుల జోక్యానికి తావు లేదని ఆయన అన్నారు. జూలై 6న దలైలామా 90వ పుట్టినరోజు జరుపుకుంటున్న తరుణంలో ఈ వివాదం మళ్లీ తెరపైకి రావడం గమనార్హం. ఇదిలా ఉండగా, చైనా చర్యలను టిబెట్ ప్రవాస ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. టిబెటన్ల గుర్తింపును చెరిపేసేందుకు చైనా "సాంస్కృతిక మారణహోమానికి" పాల్పడుతోందని ప్రవాస ప్రభుత్వ అధ్యక్షుడు పెన్పా త్సెరింగ్ ఆరోపించారు.

# సిద్ధరామయ్య క్షమాపణలు చెప్పాల్సిందే

- మొదటి పేజీ తరువాయి

రేపుతున్నాయి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్యమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోదీపై రాజకీయ అక్కసుతోనే 'మేడిన్ ఇండియా' వ్యాక్సిన్‌పై కాంగ్రెస్ నిరాధార ఆరోపణలు చేస్తోందని, ఇందుకుగాను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**అసలేం జరిగిందంటే..!**

కొద్ది రోజుల క్రితం కర్ణాటకలోని హాసన జిల్లాలో 20 మందికి పైగా గుండెపోటుతో మరణించిన ఘటన కలకలం రేపింది. ఈ మరణాలపై స్పందించిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. వీటికి కొవిడ్ టీకాలే కారణమై ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై లోతైన దర్యాప్తు జరిపి, వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించడమే కాకుండా, నిపుణులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

**నివేదికతో బట్టబయలు**

ముఖ్యమంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన నిపుణుల కమిటీ, హాసన మరణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఆ మరణాలకు, కొవిడ్ టీకాలకు ఎలాంటి సంబంధం లేదని కమిటీ తన నివేదికలో స్పష్టంగా తేల్చిచెప్పింది. బాధితులలో జన్యుపరమైన, మానసిక, పర్యావరణ సంబంధిత సమస్యలే గుండెపోటుకు ప్రధాన కారణాలని పేర్కొంది. దీంతో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని తేలిపోవడంతో, ప్రతిపక్ష బీజేపీ ఆయనపై విమర్శల దాడిని ఎక్కుపెట్టింది.

**మోదీపై అక్కసుతోనే కుట్ర: బీజేపీ**

నిపుణుల కమిటీ నివేదిక అనంతరం హుబ్బళ్లిలో మీడియాతో మాట్లాడిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, సిద్ధరామయ్యపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మన శాస్త్రవేత్తలు ఎంతో శ్రమించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా 'మేడిన్ ఇండియా' వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశారు.

దాని ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుంది. ఐసీఎంఆర్, ఎయిమ్స్ వంటి అత్యున్నత సంస్థలు ఎప్పుడో టీకాల భద్రతపై స్పష్టత ఇచ్చాయి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ కమిటీ కూడా అదే చెప్పింది. ఇప్పటికైనా సిద్ధరామయ్య తన తప్పును ఒప్పుకుని క్షమాపణ చెబుతారా?" అని నిలదీశారు.

బీజేపీ అధికార ప్రతినిధి అశ్వత్ నారాయణ్ సైతం సీఎం తీరును తప్పుబట్టారు. ఇది కేవలం సిద్ధరామయ్య వ్యాఖ్యలే కావని, ప్రధాని మోదీపై ద్వేషంతో 'మేడిన్ ఇండియా' ఉత్పత్తులను అప్రతిష్టపాలు చేసే కాంగ్రెస్ పార్టీ కుట్రలో భాగమేనని ఆయన ఆరోపించారు. ఒక ముఖ్యమంత్రి తన సొంత ప్రభుత్వ కమిటీ నివేదికతోనే ఇరుకునపడటం సిగ్గుచేటని విమర్శించారు.

# బ్రెజిల్‌లో మోదీకి ఆధ్యాత్మిక స్వాగతం..

- మొదటి పేజీ తరువాయి

'ఓం గం గణపతయే నమః' అనే సంస్కృత గణేశ మంత్రాన్ని ఆలపించి ఘనంగా స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ సంగీతానికి బ్రెజిల్ సంగీత శైలిని జోడించి, అక్కడి గాయనీగాయకులు ఈ మంత్రాన్ని అద్భుతంగా ఆలపించారు. ఈ ప్రదర్శనను చూసి ప్రధాని మోదీ ఎంతో ముగ్ధులయ్యారు. ఆయన చేతులు జోడించి, చిరునవ్వుతో నిలుచుండిపోయారు. ఈ ఆధ్యాత్మిక స్వాగతం భారత సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా ఎంతగా విస్తరిస్తోందో తెలియజేసింది.

కార్యక్రమం ముగిశాక, ప్రధాని మోదీ స్వయంగా ఆ కళాకారులను కలిసి అభినందించారు. ప్రతి ఒక్కరితో కరచాలనం చేసి, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "ప్రధాని మా ప్రదర్శనను ఇంతగా ఆస్వాదించడం మాకు ఎంతో ఆనందాన్నిచ్చింది. ఆయన మమ్మల్ని వ్యక్తిగతంగా కలవడం ఎప్పటికీ మరిచిపోలేం" అని కళాకారులు తమ సంతోషాన్ని పంచుకున్నారు.

ప్రధాని మోదీ బ్రెజిల్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఆయన అర్జెంటీనా నుంచి ఇక్కడికి చేరుకున్నారు. రియోలో జరిగే బ్రిక్స్ సదస్సు అనంతరం, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా ఆహ్వానం మేరకు రాజధాని బ్రసీలియాలో పర్యటిస్తానని ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు కూడా సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.

పెన్ పవర్ ప్రకాశం

# శభాష్... పోలీస్ అన్నలు

◆మానవత్వం చూపిన కానిస్టేబుల్, ఎస్సై ◆స్థానిక ఫైర్ స్టేషన్ వద్ద రోడ్డు ప్రమాదం, వ్యక్తికి తీవ్ర గాయాలు

◆సిపిఆర్ చేసిన ఫైర్ కానిస్టేబుల్ చిరంజీవి

◆బాధితుడిని తన జీబ్ లో తీసుకెళ్లిన టౌన్ ఎస్సై సైదుబాబు ◆ప్రాణాలతో బయటపడ్డ బైకిస్ట్

◆వారికి పోలీసులతో పాటు రాజకీయ నాయకులు, సామాన్య ప్రజలు అభినందనల వెల్లువా









**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జులై 6**

శాంతి భద్రతల పర్యవేక్షణ మాత్రమే కాదు మానవత్వం కూడా మాలో ఉందని కొందరు పోలీసులు చాటుతున్నారు. మానవత్వం అనే మాట ప్రస్తుత సమాజంలో కరువైపోతున్న కాలంలో అక్కడ అక్కడ దాన్ని గుర్తు చేసే సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అటువంటి సంఘటననే ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఆదివారం చోటుచేసుకుంది. యువరాల్లోకి వెళితే.. పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద రెండు బైకులు ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అపస్మార స్థితిలోకి వెళ్లాడు. అప్పటికి అక్కడే విధుల్లో ఉన్న ఫైర్ స్టేషన్ కానిస్టేబుల్ చిరంజీవి విషయం గుర్తించి వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితుడికి ప్రాథమిక చికిత్సగా సీపీఆర్ చేశాడు. ఈ విషయాన్ని సమాచారం అందుకున్న టౌన్ ఎస్ఐ సైదుబాబు కూడా వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆ వ్యక్తి ప్రాణాపాయం తప్పింది. ఈ సందర్భంగా బాధితుడు వారికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ ఘటనలలో అగ్నిమాపక కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ చిరంజీవి, పట్టణ ఎస్ఐ సైదుబాబులను పోలీసులతో పాటు రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.



# బిర్యానీ హోటల్లో కు అనుమతులు ఎక్కడ..?

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న రెస్టారెంట్లు..
అనుమతులు నిల్.. అడిగేవారూ లేరూ..
దమ్ బిర్యాని పేరుతో దగా...
చికెన్ బిర్యాని హోటల్, రెస్టారెంట్ల పై దాడులు చేయాలని ప్రజలు



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 6**

వలేటివారిపాలెం మండలం లో రోజు రోజుకు నాన్ వెజ్ ప్రియుల సంఖ్య అధికమౌతుంది. చికెన్, మటన్ ముక్క లేనిదే చాలామందికి గొంతు లోకి ముద్ద దిగడం లేదు. కనీసం వాసనైనా చూడనిదే ఈమధ్య కొందరికి కడుపు నిండటం లేదు. ఒకప్పుడు ఆదివారం మాత్రమే నాన్ వెజ్ తెచ్చుకొని ఇంటిల్లపాది తినేవారు. ఆదివారం తప్ప మరో రోజు నాన్ వెజ్ దొరికేది కాదు. కానీ రానురాను ప్రజల వ్యవహార శైలిలో మార్పు చోటు చేసుకుంది. చికెన్ మసాల, మటన్ మసాలా, ఫిష్ మసాలా లు రెడీమేడ్ గా మార్కెట్ లోకి అందుబాటులోకి వచ్చాయి. ప్రజల నుంచి నాన్ వెజ్ కు డిమాండ్ రావడంతో వలేటివారిపాలెం మండలంలో ఆదివారం పూట మాత్రమే లభించే చికెన్, మటన్ ప్రతిరోజు రెస్టారెంట్ల లో లభిస్తుంది. ఒకప్పుడు ప్రజలు పొట్టేలు మాంసం వైపే మొగ్గు చూపేవారు. అయితే ప్రతి ఏడాది మాంసం ధరలు పెరుగుతూ ఆకాశాన్నంటాయి. మార్కెట్లో కేజీ మటన్ నేడు 900 నుంచి 1000, చికెన్ 260 వరకు విక్రయిస్తున్నారు. నేడు మాంసం ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. కొని తినే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ప్రజలు ప్రత్యామ్నాయంగా రెస్టారెంట్ల వైపు తొంగి చూస్తూ, ప్రజలు హోటల్లో దొరికే చికెన్ , మటన్ కోసం పరుగులు తీస్తున్నారు. గతంలో మండలంలో ఆదివారం, మంగళవారం, శుక్రవారం పూట మాత్రం బిర్యానీ లభించేదని కానీ నేడు పరిస్థితులు మారి ప్రతి రోజూ దొరుకుతుంది. అయితే నేడు మండలం లో పలు రహదారులు వెంబడి రెస్టారెంట్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. దమ్ బిర్యాని పేరుతో దగా చేస్తున్నారు. రంగు మారకుండా కల్తీ బయట పడకుండా ఉండేందుకు నెయ్యి కోటింగ్ తో ఉదయం తయారు చేసిన బిర్యానీ రాత్రి వరకు ప్రెస్ గా కనిపిస్తుందని బిర్యానీ ప్రియుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకటి కాదు రెండు కాదు మండలంలో ఏకంగా 4 రెస్టారెంట్లు ఉన్నాయి. రకరకాల పేర్లతో తయారు చేసే బిర్యానీ తినడానికి ఎక్కువ గా మొగ్గు చూపుతున్నారు.

**అనుమతులు ఉండాల్సింది ఇలా..:** రెస్టారెంట్ పెట్టాలంటే ముందుగా గ్రామ రెవెన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి. ఆహార భద్రత సర్టిఫికెట్, ఉద్యోగులు జీతభత్యాలు , లేబర్ సర్టిఫికెట్, లేబర్ ఇన్సూరెన్స్, జిఎస్టి నెంబర్, ప్రభుత్వానికి చెల్లించే పన్ను వివరాలు, రెస్టారెంట్లో పనిచేసే వారికి ఇన్సూరెన్స్, జీతం భత్యాలకు సంబంధించిన వివరాలు, ప్రభుత్వానికి చెల్లించే పన్ను తో సహా రెస్టారెంట్ లో ఒక బోర్డు మీద ఏర్పాటు చేసి ఉండాలి. కానీ అలా అనుమతులతో ఉన్నవాటిలో ఎన్ని ఉన్నాయి.

**జరుగుతుంది ఇలా..:** ఎలాంటి అనుమతులు ఉండవు, పనిచేసే వాళు ్ళ స్థానికులు కాదు. ఎక్కడ ఎలాంటి నేమ్ బోర్డులు లేవు. ఆహారంలో క్వాలిటీ ఉండదు.. ఇలా అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా కనీసం నియమనిబంధనలు పాటించకుండా రోజులుగా ఫ్రిజ్లో నిల్వ ఉంచిన చికెన్ మటన్ ఆహార పదార్థాలను ఇస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని స్థానికంగా బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫ్యామిలీ రెస్టారెంట్ లో పేరుతో నిర్వహిస్తున్న రెస్టారెంట్లో రాత్రిళ్ళు మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిజానికి ఒక రెస్టారెంట్ ఏర్పాటు చేయాలంటే పైన చెప్పిన తెలిపిన విధంగా అన్ని అనుమతులతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిబంధనలు పాటిస్తూ నడపాలి. కానీ అవేవీ కూడా ఇక్కడ కనిపించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు స్పందించి బిర్యానీ హాస్టల్ పై నిఘా ఉంచి. చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఎస్సి, ఎస్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- గత వైకాపా ప్రభుత్వ పాలనలో అంతా ఆరాచకమే
- కూటమి పాలనలో అన్నీ వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు
- ప్రజలతో మమేకమై , పేరుపెట్టి పిలుస్తూ , కుశలప్రశ్నలువేస్తూ సమస్యలు తెలుసుకుంటూ , ముందుకు సాగుతున్న ముత్తుముల
- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జులై 6**

రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ వర్గాల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గిద్దలూరు పట్టణం, 20వ వార్డులోని ఎస్టీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని గురించి మహిళలకు వివరించారు.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తుందని చెప్పిన మాట ప్రకారం పెంచిన పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని, అదే విధంగా కులమతాలకు, అతీతంగా పార్టీలకు అతీతంగా, తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి వారి తల్లుల ఖాతాల్లో నగదును జమ చేయటం జరిగిందని, దీపం పథకం ద్వారా మహిళలకు ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, తెలిపారు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు, ఆటో డ్రైవర్లకు పదివేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తామని, సబ్సిడీ ద్వారా అన్ని వర్గాల వారికీ రుణాలు అందిస్తున్నామన్నారు. కూటమి పాలనలో అన్నీ వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తున్నామని ఏడాది పాలనలో ప్రజలంతా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు.

గత వైకాపా పాలనలో ఏ స్కీం చూసినా స్కామే నని, ప్రవేశపెట్టిన ప్రతీ స్కీం వల్ల ప్రజలకు మొండిచేయి అని వారు దోచుకున్నది కొండంత అన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని అద్రించాలన్నారు. ఒక్క ఏడాదిలోనే ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత కూటమి ప్రభుత్వాని దేనన్నారు. ఆర్థికంగా గత వైకాపా ప్రభుత్వం ఖాజానాను ఖాళీ చేసినా అభివృద్ధి , సంకేమం అమలు చేస్తున్నామని తెలిపారు. నాయక త్రయం రాష్టపురోభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. తాము నియోజకవర్గ అభివృధికి కట్టుబడి ఉన్నామన్నారు. వార్డులో అశోక్ రెడ్డికి ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. అశోక్ అన్న నాయకత్వం వర్థిల్లాలి అనే నినాదాలు మిన్ను ముట్టాయి. అశోక్ రెడ్డి ప్రజలతో మమేకమై కుశల ప్రశ్నలు వేస్తూ , సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కావడి గురువయ్య, బద్రి బాషా, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా ఈశ్వరయ్య, , పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుక్కలలో రాబీస్ వ్యాధి నివారించడానికి టీకా వేయించాలి

### పశు వైద్యాధికారి డాక్టర్ మునీర్






**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 6**

కుక్కలలో రాబీస్ వ్యాధి నివారించడానికి తప్పనిసరిగా యాంటీ రాబీస్ టీకా వేయించాలని దర్శిగుంటపేట పశు వైద్యాధికారి డాక్టర్ మునీర్ అన్నారు ఆదివారం ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా మండలంలోని దర్శిగుంటపేట పశు వైద్యశాలలో డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో కుక్కలకు యాంటీ రాబీస్ కార్యక్రమంను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల మధ్య సంక్రమించే జూనోటిక్ వ్యాధుల గురించి ప్రభుత్వం అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ జూనోసిస్ డే గా నిర్వహిస్తారని తెలిపారు పెంపుడు జంతువులకు వ్యాక్సిన్లు వేయించేలా ప్రజలను చైతన్య పరిచి అవగాహన కల్పించారు పెంపుడు కుక్కలు మరియు వీధి కుక్కలకు రాబీస్ వ్యాధి సోకే అవకాశాలు ఉన్నాయని, ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనదని, ముఖ్యంగా మనుషులకు కూడా సోకే అవకాశం ఉందని ముందు జాగ్రత్త చర్యగా కుక్కలకు వ్యాధులు నివారించడానికి యాంటీ రాబీస్ టీకాలు వేయించుకోవాలని తెలిపారు ఏవైనా గుర్తు తెలియని జంతువులు కాటు వేయగానే వెంటనే డాక్టర్ల సలహా తీసుకోవాలని సూచించారు ఈ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని సంవత్సరానికి ఒకసారి టీకా వేయించుకున్నట్లయితే రాబీస్ వ్యాధి నుండి కుక్కలను కాపాడుకోవచ్చని తెలిపారు వ్యాక్సిన్ పశు వైద్యశాలలో అందుబాటులో ఉంటాయని అన్నారు ఈ సందర్భంగా గ్రామంలోని 9 పెంపుడు కుక్కలకు మరియు 14 వీధి కుక్కలకు యాంటీ రాబీస్ వ్యాక్సిన్ వేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు శివన్నారాయణ, వెంకటేశ్వర్లు, వినీత్, హనుమంత్, నవీన్ మరియు ఆఫీస్ అటెండర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 6**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం నందు స్వామివారికి ఆషాడ మాసం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయము స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేకొత్సవం భక్తిశ్రద్ధలతో సాగింది ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామికి అభిషేకాలు నిర్వహించారు అనంతరం స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం తదుపరి మహా నైవేద్యాంతో ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. తొలి ఏకాదశి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు తీర్చుకునేందుకు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్రనామాలతో ఆశీర్వదించి స్వామివారి పూజలు అందించిన అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొహరం వేడుకలకు కలవర పెడుతున్న మేఘాలు





**చిన్న సరిగేసు వేడుకలకు**
**కొంత ఇబ్బంది పెట్టిన వర్షం.**
**పగలు సరిగేసి వేడుకలకు**
**కరుణించిన వరుణుడు.**
**పెద్ద సరిగేసు ఉత్సవాలకు**
**కలవరపెడుతున్న కారు మేఘాలు.**
**ఆది సోమవారాలలో వరుణుడు కరుణిస్తే**
**ప్రశాంతంగా, ఆనందోత్సవాలతో**
**ముగియనున్న మొహరం వేడుకలు.**





**కొమరోలు పెన్ పవర్ జూలై 6**

మొహరం వేడుకలకు కారు మేఘాలు చిరుజల్లులు కలవరపెడుతున్నాయి. కొమరోలులో ఈ నెల నాలుగో తేదీ నుంచి మొహరం వేడుకలు ప్రారంభమయ్యాయి .అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోని ప్రభావంతో ఒక వారం రోజులుగా చిరుజల్లు కురుస్తున్నాయి. కులమతాలకు అతీతంగా జరిగే మొహరం వేడుకలను ఆనందోత్సవాలతో , భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆశిస్తున్న ముజావర్లకు ,భక్తులకు కారు మేఘాలు, చిరుజల్లులు కలవరపెడుతున్నాయి .ఈ నెల నాలుగో తేదీ నిర్వహించిన చిన్న సరిజేసు రోజున సాయంత్రం ఏడు గంటల నుంచి ఒక గంటపాటు ఒక మోస్తరు వర్షం కురిసింది .అయితే రాత్రి 9 గంటల నుంచి వాతావరణం అనుకూలించడంతో చిన్న సరిగేసు సందర్భంగా పీర్ల ఊరేగింపు సాఫీగా సాగింది. మరుసటి రోజు 5వ తేదీ శనివారం పగలు సరిగేసు సందర్భంగా వరుణుడు కరుణించి వాతావరణం పూర్తిగా అనుకూలించడంతో సాయంత్రం 6 గంటల నుంచి పగలు సరిగేసు వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఆనందో త్సవాలతో ముగిశాయి .ఇక ఆరవ తేదీ ఆదివారం ఉదయం నుంచి ఆకాశం నిర్మలంగా ఉండింది. సాయంత్రం ఐదు గంటల నుంచి ఆకాశం కారు మేఘాలతో నిండిపోయింది. ఆ తర్వాత ఆరు గంటల నుంచి తేలికపాటి వర్షం కురిసింది. ఆదివారం నిర్వహించిన పెద్ద సరిగేసు ను పురస్కరించుకొని అగ్నిగుండానికి ట్రాక్టర్లతో భారీ ఎత్తున వంటకలప తరలించే కార్యక్రమం చేపట్టారు .సదరు వంటకలపను అగ్నిగుండంలో పేర్చి రాత్రంతా కాల్చారు .ఆ సందర్భంగా భక్తులు పీర్ల చావిడిలో నిర్వహించే ఫాతెహాల హాజరై ఆ తరువాత అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణలు చేసి ఫాతిహార కొరకు తాము తెచ్చిన పులగం ,పానకం ప్రసాదాన్ని కొంత అగ్నిగుండంలో వేసి ప్రార్థనలు చేశారు. ఫాతెహాల సందర్భంగా కొమరోలు లోని రెండు పీర్ల ప్రాంగణాలు భక్తజన సందోహంతో నిండి పోయాయి. తెల్లవారుజామున రెండు గంటల నుంచి పీర్లను అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మొహరం పండుగను పురస్కరించుకొని పలువురు భక్తులు రెండు రోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు వరుణుడు కరుణించి ప్రశాంత వాతావరణం కల్పించాలని ముజావర్లు భక్తులు ప్రార్థిస్తున్నారు. సోమవారం సాయంత్రం నిర్వహించే పీర్ల ఊరేగింపు స్నానానికి తరలింపు కార్యక్రమాలతో మొహరం వేడుకలు ముగియనున్నాయి.

# నగదు బదిలీ వద్దు ప్రజా పంపిణీనే ముద్దు

### నగదు బదిలీ పేరుతో ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే వరి పండించే రైతులు దివాలా తీస్తారు.



**దొనకొండ జూలై 7 పెన్ పవర్**

మండలం కేంద్రంలో నగదు బదిలీ పేరుతో ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసే ఆలోచన విరమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం దొనకొండ లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుందుర్తి అనిల్ అధ్యక్షతన ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే అది పేదల ఆకలి సమస్యను పెంచడమే కాక, రైతు పండించిన ధాన్యానికి కూడా గిట్టుబాటు ధర ఉండదని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ఖరీఫ్, రబీ రెండు సీజన్లో కలిపి రాష్ట్రంలో 50 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించిందని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ లేకపోతే అంత మొత్తంలో ధాన్యాన్ని సేకరించే అవకాశం ఉండదని, ఫలితంగా దాన్యం ధర గిట్టుబాటుకాక రైతులు దెబ్బతింటారని అన్నారు. అసలే వ్యవసాయ సంక్షోభంతో ఉన్న రైతాంగం యొక్క ఆత్మహత్యలు దీనితో మరింత పెరుగుతాయని అన్నారు. నగదు బదిలీ పథకంతో చౌక ధరల దుకాణాలు తొలగిస్తే నిత్యవసర వస్తువులు బ్లాక్ మార్కెట్ కు తరలించబడి ప్రజలు కొనలేని స్థితి ఏర్పడుతుందని అన్నారు. నగదుకి ఆహార సరుకులే కొనుగోలు చేస్తారన్న గ్యారంటీ ఏమీ లేదని, అవి దుర్వినియోగం అయ్యేటువంటి అవకాశం ఉందని, ఫలితంగా పేద కుటుంబాలు ఆహార ఆభద్రతకు లోనవుతారని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ లేకపోతే అందులో పని చేసే వేలాదిమంది ముఠా కార్మికులు, హమాలి వర్కర్స్ జీవితాలు అన్యాయం అయిపోతాయని అన్నారు. ఆహార భద్రత చట్టాన్ని సక్రమంగా అమలులోకి తెచ్చి 14 రకాల నిత్యావసర వస్తువులను పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో కూటమి పార్టీలు రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామనీ, వాటికి తగిన ఎమౌంట్ లబ్ధిదారుల అకౌంట్లో వేస్తామని చెప్పి సక్రమంగా అమలు చేయట్లేదని అన్నారు. ఈ పథకంలో గత సంవత్సరం ఎన్నిసార్లు డబ్బులు వేశారో వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. కేరళలో రాష్ట్రంలో చౌక ధరల దుకాణం ఆధ్వర్యంలో వాహనాలు ఏర్పాటు చేసి 14 రకాల నిత్యవసర వస్తువులను ప్రతినెలా పేదలకు అందిస్తున్నారని ఆ ప్రకారం రాష్ట్రంలో కూడా పంపిణీ చేయాలని కోరారు. రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయని అక్రమ వ్యాపారాలు జరుగుతున్నాయనే కారణంతో ఇప్పటివరకు యం.డి.యు. వాహనాల ద్వారా పేదలకు అందిస్తున్న సరుకులను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి చౌక ధరల దుకాణం ద్వారానే అందిస్తాం అంటున్న పరిస్థితుల్లో పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తమ వీధిలోకే వచ్చినప్పుడు తీసుకోవడం సులభంగా ఉందని, పని మానుకొని దుకాణం వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి, గంటల తరబడి, కొన్ని సందర్భాల్లో సర్వర్ సరిగా పనిచేయక రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి తప్పిందని ప్రజలు భావిస్తున్న తరుణంలో ఇంటి వద్దకు వచ్చే వాహనాలు రద్దు చేయడం సరికాదని అన్నారు. ఎండియు వాహనాల ద్వారా, మరియు రేషన్ షాపుల్లోనూ 14 రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల కార్యకర్తలు యం.అంజి బాబు, మేళం సంతోష్, శ్రీనివాసరావు, వెంకటయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమ అధికారుల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**బేస్తవారిపేట,పెన్ పవర్ జులై 6**

బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ సంక్షేమ అధికారుల నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా బీసీ సంక్షేమ శాఖ జనరల్ సెక్రటరీ కొండా లక్ష్మణ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశం జిల్లా బిసి సంక్షేమ శాఖ వసతి గృహాల నూతన జిల్లా అధ్యక్షులుగా ముత్యాల ప్రసాద్ (ఒంగోలు), జనరల్ సెక్రటరీగా కొండా లక్ష్మి కాంత్ రెడ్డి (బేస్తవారిపేట), ట్రెజరర్ గా పూజల వెంకటేశ్వరరావు (కనిగిరి), గౌరవ అధ్యక్షులుగా భూమా సురేష్ (తర్లుపాడు) మరియు కార్య కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీ సభ్యులు అందరూ ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ అధికారిని నిర్మల జ్యోతిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కారం చేసినట్లు పేర్కొన్నారు.

## వైయస్సార్ సిపి స్టేట్ ట్రేడ్ యూనియన్ జాయింట్ సెక్రెటరీగా బట్టగిరి



**మార్కాపురం ఇంచార్జ్ పెన్ పవర్ జులై 6**

వైయస్సార్ సిపి స్టేట్ ట్రేడ్ యూనియన్ జాయింట్ సెక్రెటరీగా బట్టగిరి తిరుపతి రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా బట్టగిరి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తనను స్టేట్ యూనియన్ జాయింట్ సెక్రెటరీగా అవకాశం ఇచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, నియోజక వర్గ పార్టీ ఇంచార్జి అన్నా రాంబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకొని వస్తానని బట్టగిరి తిరుపతి రెడ్డి తెలియజేశారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జికి ఘన నివాళులు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 06**

జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని ఒంగోలులో ఆదివారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఎన్ ఎస్ కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ఫౌండేషన్ ఆఫీస్ లో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జి చిత్రపటానికి కల్యాణ్ చక్రవర్తి గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. “ఏక్ దేశ్ మే దో విధాన్ – ఏక్ దేశ్ మే దో నిశాన్ ఏక్ దేశ్ మే దో ప్రధాన్ నహీ చలేంగే నహీ చలేంగే” అంటూ కాశ్మీర్ కోసం పోరాడిన గొప్ప మహనీయులు అని, అందరిని ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జి అని కొనియాడారు. అనంతరం వెంకటేశ్వర కాలనీలో మొక్కలు నాటారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిలో ఉందని ఎన్డీయే కూటమి నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాంబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జనసేన నాయకులు పిల్లి రాజేశ్, బీజేపీ ఒంగోలు మండలం – 5 అధ్యక్షులు వంశీకృష్ణ, బీజేపీ, తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో

# ఫ్లోరైడ్ సమస్యకు విముక్తి కల్పించేందుకు చర్యలు

### పంచాయతి రాజ్ డైరెక్టర్ శన్ముఖ్ కుమార్

### - శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలసి కనిగిరి ప్రాంతంలో పర్యటించిన ప్రత్యేక బృందం





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 6**

కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్యకు విముక్తి కల్పించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని పంచాయతి రాజ్ డైరెక్టర్ శన్ముఖ్ కుమార్ అన్నారు. ఇటీవల మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో కనిగిరి ప్రాంత ఫ్లోరైడ్ సమస్యలపై ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వినతిపత్రం అందజేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్యపై అధికారుల బృందం పర్యటించి ప్రత్యేకంగా అధ్యయనం చేస్తుంది. అందులో భాగంగా కనిగిరి మండలం దిరిశవంచ ,పునుగోడు, గురవాజీపేట గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. గ్రామాల్లో ఉన్న తాగునీటి పైప్లైన్లు, నీటి వసతి, భూగర్భ జలాలు, ఫ్లోరైడ్ శాతం తదితర అంశాలను పరిశీలించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ షణ్ముఖ కుమార్ మాట్లాడుతూ కనిగిరి ప్రాంత ఫ్లోరైడ్ సమస్యలపై ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఇటీవల వివరించారన్నారు. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గంలో నీటి వనరులు, వాటి లభ్యతను పరిశీలించి , నీటిలో ఫ్లోరైడ్ శాతం లెక్కించేందుకు ల్యాబ్ కి పంపడం జరుగుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గంలో గడచిన పదేళ్లుగా నీటి ఫ్లోరైడ్ పై సమగ్ర అధ్యయనం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈపర్యటనలో పిఆర్ అండ్ ఆర్డి అడిషనల్ కమీషనర్ శివ ప్రసాద్, ఆర్డబ్ల్యుస్ ఎస్ఈ బాల శంకర రావు, ఈఈ సురేష్ బాబు, డ్వామా పి.డి జోసెఫ్, ఆర్డబ్ల్యూఎస్ డిఈ విశ్వనాధ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 6**

జాతీయ వాది శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిజెపి మండల పార్టీ కమిటీ ఇన్చార్జ్ వెంకట ప్రవీణ్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు హాజరై శ్యాం ప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీవీ కృష్ణారావు మాట్లాడుతూ 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడనీ, అటువంటి మహనీయుడను నేడు గుర్తు చేసుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శాసనాల సరోజిని, మధ్యల లక్ష్మీదేవి, ఎస్ డి ఆర్ షబానా, పాదర్తి ఆంజనేయులు, దేవి శెట్టి చంద్రశేఖర్, సతీష్ రామకృష్ణ శ్రీనివాసరెడ్డి, రమేష్, శివప్రసాద్, దండే పోయిన రాజు, శేసిరెడ్డి,రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశ ప్రభుత్వం తోనే ప్రజాభివృద్ధి అన్ని విధాల సాధ్యం

### పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ ఇమాంస స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జులై 6**

రాష్ట్రంలోనే తెలుగుదేశం ప్రభుత్వంతోనే ప్రజాభివృద్ధి అన్ని విధాలా సాధ్యపడుతుందని పొదిలి ఏఎంసి చైర్మన్, ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ సయ్యద్ ఇమాంస చెప్పారు ఆదివారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పట్టణంలోని విశ్వనాథపురంలో జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయన్నారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి జరుగుతుందని ఆయన చెప్పారు రాష్ట్రంలో నీ చంద్రబాబు ప్రభుత్వం చేతల ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలనకు సంబంధించిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇమాంస ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

### - అధ్యక్ష కార్యదర్శులుగా పార్థసారథి, లక్ష్మణ స్వామి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ 2025-2026 వ సంవత్సర నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్థానిక హోటల్ వర్మ గ్రాండ్ నందు ఘనంగా జరిగినది. క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్ నేతృత్వంలో ఎన్నికలు నిర్వహించారు. సమాజ హితం కోరుతూ పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ను అన్ని సంఘాలలో కన్నా ప్రథమ స్థానంలో ఉండేలా తమ వంతు కృషి చేయాలని రమేష్ తోపాటు సీనియర్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గానికి పూర్వాధ్యక్షులు గోపాలకృష్ణ, తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్ధన్, తాతా అశోక్, పోకూరి నవీన్, క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అర్హులైన అన్ని వర్గాలకు విస్తృత సేవా కార్యక్రమాల ద్వారా ఆదుకొని ప్రకాశం జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ చెప్పుకునే విధంగా కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, నూతన కార్యవర్గ సభ్యుల మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# కొమరోలు మండలం అక్కపల్లి గ్రామ పొలాల్లో ప్రేమ జంట ఆత్మహత్య

**చెట్టుకు ఉరి వేసుకుని యువతీ యువకుడు ఆత్మహత్య.**

**నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలం మాధవరం గ్రామానికి చెందిన రాముడు, భారతిగా గుర్తింపు.**

**పెద్దలు తమ ప్రేమను అంగీకరించక ఇద్దరినీ విడదీస్తారనే ఆందోళనతో రాముడు, భారతి ఆత్మహత్య.**

**తాము ఆత్మహత్య చేసుకున్నట్లుగా తండ్రికి లొకేషన్ పంపించిన రాముడు.**


**రాముడు భారతి వరసకు అన్నా, చెల్లెలు -కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొమరోలు ఎస్సై నాగరాజు.**



**కొమరోలు పెన్ పవర్ జూలై 6**

తమ ప్రేమను పెద్దలు అంగీకరించక విడదీస్తారని, దీనితో తాము వేరైపోతామనే భయంతో ప్రేమ జంట చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన కొమరోలు మండలం అక్కపల్లె గ్రామ పొలాల్లో శనివారం రాత్రి చోటు చేసుకున్నది. కొమరోలు పోలీసులు అందించిన సమాచారం వరకు నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గం ,ప్యాపిలి మండలం, మాధవరం గ్రామానికి చెందిన కంబగిరి బూరుగుల పాపయ్య కుమారుడు రాముడు(26) అదే గ్రామానికి చెందిన కట్ట గోపాల్ కూతురు భారతి(20) చాలాకాలంగా సన్నిహితంగా ఉంటూ వచ్చారు .కాలక్రమేన వారి సన్నిహితం ప్రేమగా మారింది. అయితే అప్పటికే భారతికి వేరే వ్యక్తితో వివాహం జరిగింది. రాముడు భారతీలు వరుసకు అన్నా చెల్లెలు అవుతారని, అందువల్ల వారి సన్నిహిత సంబంధాన్ని, ప్రేమను గమనించిన పెద్దలు ఇద్దరినీ సున్నితంగా మందలించారు .అంతేకాక భారతికి మరో వ్యక్తితో వివాహం జరిగినందువల్ల రాముడితో సన్నిహిత సంబంధం మంచిది కాదని ,అందువల్ల మనసు మార్చుకుని చక్కగా కాపురం చేసుకోవాలని పెద్దలు భారతికి హితువు పలికారు .అయితే రాముడిపై ప్రేమను పెంచుకున్న భారతి తన భర్తను వదిలి వచ్చి గత రెండు సంవత్సరాలుగా పుట్టింటిలోనే ఉంటూ వస్తున్నది. అప్పటినుంచి రాముడు ,భారతి మరింత సన్నిహితంగా మెలుగుతూ వచ్చారు .వారి ప్రవర్తనను గమనించిన పెద్దలు మరోమారు ఆగ్రహం వ్యక్తం చేసి ఇరువురిని మందలించారు. అయితే పెద్దలు తమను ఎలాగైనా విడదీస్తారని, దీనితో తాము వేరైపోతామనే భయంతో రాముడు, భారతి శనివారం ఉదయం వారి ఇళ్ల నుంచి బయటకు వచ్చి మోటార్ బైక్ పై గిద్దలూరు చేరుకున్నారు. అక్కడినుంచి రాత్రి అలసందలపల్లె -అక్కపల్లె గ్రామాల మధ్య గల పొలాల్లోనికి వెళ్లి నిర్మానుష్య ప్రదేశంలో చెట్టుకు ఒకే చీరతో ఇద్దరు ఉరివేసుకొని ఏకకాలంలో ఆత్మహత్య చేసుకున్నారు. తాము ఇద్దరం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంటున్నాం అంటూ రాముడు తన తండ్రి కంబాల బూరుగుల పాపయ్యకు వివరిస్తూ లొకేషన్ షేర్ చేశాడు. శనివారం తెల్లవారుజామున పొలాలకు వెళ్లిన అక్కపల్లి గ్రామస్తులు చెట్టుకు ఉరివేసుకుని ఒక యువతి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటనను చూసి కొమరోలు ఎస్ఐ నాగరాజుకు సమాచారం అందించారు. ఆ మేరకు ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. రాముడు వద్ద ఉన్న సెల్ ఫోన్ ఆధారంగా సమాచారాన్ని రాముడు తల్లిదండ్రులకు భారతీయ తల్లిదండ్రులకు అందించారు .ఉరి వేసుకుని చుట్టుకు వేలాడుతున్న రాముడు భారతిల మృతదేహాలను గ్రామస్తుల సమక్షంలో చెట్టు నుంచి కిందికి దింపి , పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడే భారతి, రాముడుల మృతదేహాలకు శవ పంచనామాలు నిర్వహించి శవాలను పోస్టార్టానికి తరలించారు .రాముడు ,భారతిల తల్లిదండ్రులతో స్టేట్మెంట్ రికార్డ్ చేసి మృతుడు రాముడు తండ్రి కంబాల పాపయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు.

# ఘనంగా తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 6**

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కాపురంలోని పలు ఆలయాలలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం లో వికాస తరంగిణి ఆధ్వర్యంలో భగవద్గీత 18 అధ్యాయాల పారాయణ కార్యక్రమం జరిగింది. స్వామి వారి మూలవిరా ట్టు కు ప్రత్యేక అభిషేకం నిర్వహించి అలంకారాలు చేశారు.ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా పలు ఆలయలలో భక్తులతో కిక్కిరిసిపోయాయి.

# కోట సత్యమాంబ దేవికి మహిళలు నైవేద్యాలు సమర్పణ

**బేస్తవారిపేట,పెన్ పవర్ జూలై 6:**

ఆషాడ మాసం ఆదివారం కావడంతో శ్రీ కోట సత్యమంబా దేవి ఆలయం భక్తులకు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు దర్శనం కల్పించారు. బేస్తవారిపేట మండలం గొట్లమిళ్ళ గ్రామంలో ఉన్న సత్యమంబాదేవి ఆలయానికి భక్తులు భారీగా చేరుకొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం మూడవ ఆదివారం మరియు తొలి ఏకాదశి పర్వదినం కలిసి రావడంతో మహిళలు, పురుషులు ఆలయానికి భారీగా తరలివచ్చి అమ్మవారిని నైవేద్యాలు, బోనాలుసమర్పించారు.మొక్కు మొక్కులు ఉన్నటువంటి భక్తులు అమ్మవారికి కుంకుమ ఎద్దుల బండ్లు కట్టి మేళతాళలతో



ఊరేగింపుగా వచ్చి మొక్కుబడులు తీర్చుకున్నారు.దేవస్థాన కమిటీ సభ్యులు రమణస్వామి ఆధ్వర్యంలో శ్రీనివాసులు, వెంగళరావు ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కమిటీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకొని అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆషాడంలో మొక్కుబడి ఉన్నటువంటి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని దర్శించుకునేందుకు కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు,గిద్దలూరు మండల ప్రజలతోపాటు మార్కాపురం మరియు నంద్యాల నుండి భారీగా భక్తులు తరలించారు.భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఆశయం

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 6**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఆశయమని టీడీపీ పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఒకటవ వార్డు 144 బూతులో శాసనసభ్యులు ఉగ్ర ఆదేశాల మేరకు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సంవత్సర కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బాల బాబు, బూత్ ఇంచార్జ్ నరసింహ, కో యూనిట్ ఇంచార్జ్ దుర్గా, నాగమణి, ఫాతిమా, లక్ష్మీనారాయణ, కిరణ్, జానీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## కాటూరి వారి పాలెంలో భక్తిశ్రద్ధలతో నాగాలమ్మ కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్, జూలై 6**

పొదిలి పట్టణ శివారులోని కాటూరి వారి పాలెం గ్రామంలో ఆదివారం నాడు నాగాలమ్మ బొడ్రాయి పూజా కార్యక్రమం జరిగింది జిల్లా బిజెపి నాయకులు మాకినేని అమర సింహం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమర సింహం స్థానిక రామాలయం వద్ద గల నాగాలమ్మ బొడ్రాయికి పూజా కార్యక్రమాలను నిర్వర్తించారు ఈ సందర్భంగా ఆయన పూజా కార్యక్రమాలను సక్రమంగా నిర్వర్తించి, పలువురి ఆశీస్సులను పొందారు గత ఏడేళ్లుగా అమ్మవారి పూజా కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నామని, ఇది తమకు ఎంతో సంతృప్తినిస్తుందని అమర సింహం చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు









**పొదిలి, పెన్ పవర్, జులై 6**

పొదిలిలో ఆదివారం నాడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణంలోని బెల్లంకొండ నగర్ లో గల మండల బిజెపి కార్యాలయంలో ఈ వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షురాలు బెల్లంకొండ విజయలక్ష్మి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ భారతదేశానికి చేసిన సేవలను ఆమె గుర్తు చేసుకున్నారు అటువంటి మహనీయుల అడుగుజాడల్లో అందరూ నడవాలని విజయలక్ష్మి సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, జిల్లా మైనారిటీ సయ్యద్ ఖాదర్ బాషా, పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గంగమ్మ తల్లికి ఆషాడ మాస సారె



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 6**

మండలకేంద్రం లోని డి జి పేట రోడ్డులో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి కి ఆషాడ మాసం తొలి ఏకాదశి శుభ సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆదివారం ఉదయం 9 గంటలకు భక్తులు నాగర్పమ్మ అమ్మవారి దేవస్థానం నుండి గంగమ్మ తల్లి కి ఆషాడ మాస సారె లో భాగంగా చీర, జాకెట్, గాజులు, పూలు, పండ్లు తాంబూలాలతో ఊరేగింపుగా మహిళలు మేళ తాళాల మధ్య ఆషాడ మాస సారె సమర్పించి అమ్మవారికి పూజలు నిర్వహించారు ఆలయ నిర్వహకులు భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి కేతన బోయిన పెద్దన్న కుమారుడు వికాస్ పుట్టినరోజు శుభ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఏడాదిలోనే అభివృద్ధి, సంక్షేమం - మంత్రి డా.స్వామి

## మర్లపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 06**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే అభివృద్ధి, సంక్షేమం తో సుపరిపాలన అందించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం టంగుటూరు మండలం మర్లపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. వైసీపీ 5 ఏళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం చేసి చూపించినదని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామని, అధికారంలోకి రాగానే పింఛన్ రూ.4 వేలకు పెంచామని, ఫించన్ రూ.వెయ్యి పెంచడానికి జగన్ కి 5 ఏళ్లు పట్టిందని ఎద్దేవ చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట మేరకు మెగా డీఎస్సీతో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసారని చెప్పారు. అన్న క్యాంటీన్ రద్దు చేసి జగన్ పేదల కడుపు కొట్టారని చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ తో పేదల ఆకలి తీర్చుతున్నారని అన్నారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వులు చూడాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.





## పెంపుడు కుక్కల్లో రాబీస్ వ్యాధి చాలా ప్రమాదకరం





**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 6**

పెంపుడు కుక్కల్లో రాబిస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని స్థానిక వలేటివారిపాలెం పశువైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్. ఎంతోటి చెన్నకేశవులు అన్నారు. ఆదివారం వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు కుక్కలలో రాబిస్ వ్యాధి చాలా ప్రమాదకరమైన సంక్రమణ వ్యాధి అని కుక్కలు నుండి మనుష్యులకు సోకే అవకాశముందని అన్నారు. ఈ వ్యాధి పట్ల అప్రమతంగా ఉండి సంవత్సరానికి ఒక్కసారి ఈ వాక్సిన్ చేయించుకున్నట్లయితే ఈ వ్యాధి నుండి మన పెంపుడు కుక్కలతో రక్షించుకోబడతామని తెలియజేసారు. వాక్సిన్ పశువైద్యాశాలలో ఎప్పుడు అందుబాటులో వుంటాయని ముందస్తుగా చేయించుకున్నట్లయితే మంచిదన్నారు . మానవులు, జంతువుల మధ్య సంక్రమించే జూనోటిక్ వ్యాధుల గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా జులై 6న 'వరల్డ్ జూనోసిస్ డే'గా నిర్వహిస్తారని తెలిపారు. పూర్వం అడవి జంతువులను వేటాడి తినడం వల్ల మానవులకు జూనోటిక్ వ్యాధులు సంక్రమించగా ప్రస్తుతం కుక్క, పిల్లి, వివిధ పక్షులు మొదలైనవాటిని మచ్చిక చేసుకొని పెంచడం వల్ల వాటి బారిన పడుతున్నారు. జూనోటిక్ వ్యాధుల నివారణే ధ్యేయంగా పరిశోధనలు ప్రోత్సహించడం, పెంపుడు జంతువులకు వ్యాక్సిన్లు వేయించేలా ప్రజలను చైతన్యపరచడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం అన్నారు. పందుల ద్వారా మెదడువాపు వ్యాధి, కుక్క కాటు వల్ల రేబిస్, గొర్రెలు - మేకల ద్వారా ఆంత్రాక్స్, ఆవులు - గేదెల నుంచి క్షయ, పాల ద్వారా బ్రూసెల్లోసిస్ వ్యాపిస్తుంది. చెప్పారు. ఇవేకాకుండా పక్షులవల్ల సిటాకోసిస్, ఎలుకలతో ప్లేగు, పిల్లుల ద్వారా పాగ్సోప్లాస్మోక్రాండై, కోళ్లద్వారా బర్డ్ ఫ్లూ, కుందేళ్ల నుంచి టాక్సోప్లాస్మోసిన్, కోతుల ద్వారా లెప్రసీ. ఇతరత్రా జంతువులు, పక్షుల ద్వారా చర్మ, శ్వాస సంబంధిత వ్యాధులు మనుషులకు వ్యాపిస్తాయి. పెంపుడు జంతువులకు టీకాలు వేయించడం, ఎప్పటికప్పుడు వాటికి వైద్యపరీక్షలు చేయించడం, పరిసరాల శుభ్రత పాటించడం ద్వారా జూనోటిక్ వ్యాధుల సంక్రమణను అడ్డుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొబైల్ వెహికల్ డాక్టర్ వాసంతి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ శ్రీలత, కిరణ్, రమేష్, శ్రీమాన్, వెంకటేశ్వర్లు, అభి, శరత్, తిరుణాల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం హిందువులకు మొహరం తొలి ఏకాదశి పర్వదిన

# శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నేతలు

ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్న హిందువులు.

కులమతాలకు అతీతంగా మొహరం పండుగ వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకుంటున్న కొమరోలు మండల ప్రజలు.













**కొమరోలు పెన్ పవర్ జూలై 6.**

కొమరోలు మండలంలోని హిందువులకు ,ముస్లింలకు మండల వైసీపీ నేతలు తొలి ఏకాదశి ,మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. హిందువులు ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అదే విధంగా మొహరం పర్వదిన వేడుకలు గత వారం రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి ,మండల జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు,,మండల వైసీపీ కన్వీనర్ మేరీగా రవికుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి ,ఎంపీటీసీలు షేక్ సుభాని,ఎం తిరుపతి రాజు, తదితరులు మండలంలోని ముస్లింలకు మొహరం శుభాకాంక్షలు ,హిందువులకు తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు ప్రజలలో ఐకమత్యాన్ని ,సోదర భావాన్ని, శాంతి సౌభ్రాత్వాన్ని , పరమత సహనాన్ని నెలకొల్పుతాయని వారి పేర్కొన్నారు.

## మొహరం తొలి ఏకాదశి పర్వదిన పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు

మొహరం పర్వదిన తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీల నాయకులు.















**కొమరోలు పెన్ పవర్ జూలై 6**

కొమరోలు మండలంలోని హిందువులకు ముస్లింలకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తొలి ఏకాదశి మొహరం పర్వదినాల శుభాకాంక్షలు తెలిపారు .ఆదివారం హిందువులు తొలి ఏకాదశి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు .ఆ సందర్భంగా హిందువులు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు .అలాగే కుల మతాలకు అతీతంగా మతసామరస్యానికి ప్రత్యేకగా జరుగుతున్న మొహరం పర్వదిన సందర్భంగా ఆదివారం నిర్వహించారు .సదరు రెండు పండుగలను పురస్కరించుకొని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ బిజ్జాల తిరుమలరెడ్డి, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్ ,కొమరోలు గ్రామపంచాయతీ వార్డు మెంబర్ షేక్ సుభాని, గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గోడి ఓబుల్ రెడ్డి ,డైరెక్టర్ షేక్ హసీనా, టిడిపి నేతలు పాలుగుళ్ళ మల్లికార్జున రెడ్డి, విజయ కుమార్ రెడ్డి, టిడిపి యువ నాయకులు బిన్నీ భాష, నాయబ్ రసూల్, జనసేన పార్టీ మండల కన్వీనర్ గజ్జలకొండ నారాయణ, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానందరెడ్డి, మండల శాఖ అధ్యక్షులు వడ్డీ వెంకట్రామిరెడ్డి తదితరులు హిందువులకు తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు, ముస్లింలకు మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సాంప్రదాయబద్ధంగా పూర్వకాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న పర్వదినాలను ప్రజలు ఆనందోత్సవాలతో, భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటూ ఐకమత్యాన్ని, సోదర భావాన్ని, మతసామరస్యాన్ని పెంపొందింప చేయాలని వారు ఆకాంక్షించారు.

## పలమనేరు ఎమ్మెల్యేను కలసిన పూతలపట్టు ఎమ్మెల్యే



**పలమనేరు పెన్ పవర్ (జులై 06):**
పలమనేరు శాసన సభ్యులు అమరనాథరెడ్డిని ఆయన స్వగృహంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ ఆదివారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 2న అమరనాథరెడ్డి జన్మదినం సందర్భంగా కలవలేకపోయారు. దీంతో పూతలపట్టు నియోజకవర్గ నాయకులతో తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గాలలో జరుగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై చర్చించుకున్నారు. ఈసందర్భంగా ఆయన వెంట రెండు నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు..

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత గర్భాశయ మరియు
# రొమ్ము క్యాన్సర్, పై అవగాహన సదస్సు










**కావలి పెన్ పవర్ జులై 6:**
కావలి ఐఎంఏ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రెడ్క్రాస్ భవనం పై ఉదయం 9 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి కావలిపట్టణ మరియు పరిసర ప్రాంత మహిళలు సుమారు 250 మంది పాల్గొన్నారు.వీరికి సీబీఇ, ఏమోగ్రఫీ, పాప్స్మర్, బయాప్సీ వంటి పక్షులు ఉచితం గా నిర్వహించారు వీటి విలువ సుమారు 5000 రూపాయలు ఉంటుందని తెలిపారు. ముందుగా రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ లక్ష్మి ఎండీ నెల్లూరు వారు హాజరైనవారికి అవగాహన సదస్సును నిర్వహించారు. స్త్రీలలో క్యాన్సర్ రావడానికి ముఖ్య కారణాలు తొలిదశలోనే వాటిని ఏ విధంగా గుర్తించి, సకాలంలో పరీక్షలు చేయడం ద్వారా వారికి కలిగే లాభాలు మరియు పలు విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఉచిత వైద్య శిబిరం కి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహిళలు క్యాన్సర్ భారి నుండి రక్షించే దిశగా ఇంత పెద్ద వైద్య శిబిరాన్ని నిర్వహించడం కావలి ఐఎంఏ డాక్టర్ల సమాజంలో ప్రజల పట్ల వారి సేవలు ఏ విధంగా అంకిత భావం తో పని చేస్తున్నారో వారి సేవలను కొనియాడారు. అలాగే ఐఎంఏ కావలి శాఖ అధ్యక్షులు డాక్టర్ కే. సుబ్బారావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై ఉచితంగా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు, డాక్టర్లు ఇచ్చిన సలహాలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపి, కోశాధికారి డాక్టర్ శివప్రసాద్, క్యాంప్ కన్వీనర్ డాక్టర్ నల్లి పద్మ ఐఎంఏ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషా, పింక్ మిషన్ ఐఎంఏ కావలి ప్రెసిడెంట్ డాక్టర్ ఉషారాణి, కావలి పట్టణంలోని పలు గైనకాలజిస్టు, రేడియాలజిస్టులు, డాక్టర్ వెన్నెల రేడియాలజిస్ట్, హైదరాబాద్ చెందిన ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదంగా ముగించారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ పై అవగాహన సదస్సు

**కావలి పెన్ పవర్ జులై 6**
కావలి ఐఎంఏ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రెడ్క్రాస్ భవనం పై ఉదయం 9 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి కావలి పట్టణ, పరిసర ప్రాంత మహిళలు సుమారు 250 మంది పాల్గొన్నారు.వీరికి సీబీఇ, ఏమోగ్రఫీ, పాప్స్మర్, బయాప్సీ వంటి పక్షులు ఉచితం గా నిర్వహించారు వీటి విలువ సుమారు 5000 రూపాయలు ఉంటుందని తెలిపారు. ముందుగా రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ లక్ష్మి ఎండీ నెల్లూరు వారు హాజరైనవారికి అవగాహన సదస్సును నిర్వహించారు. స్త్రీలలో క్యాన్సర్ రావడానికి ముఖ్య కారణాలు తొలిదశలోనే వాటిని ఏ విధంగా గుర్తించి, సకాలంలో పరీక్షలు చేయడం ద్వారా వారికి కలిగే లాభాలు మరియు పలు విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఉచిత వైద్య శిబిరం కి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహిళలు క్యాన్సర్ భారి నుండి రక్షించే దిశగా ఇంత పెద్ద వైద్య శిబిరాన్ని నిర్వహించడం కావలి ఐఎంఏ డాక్టర్ల సమాజంలో ప్రజల పట్ల వారి సేవలు ఏ విధంగా అంకిత భావం తో పని చేస్తున్నారో వారి సేవలను కొనియాడారు. అలాగే ఐఎంఏ కావలి శాఖ అధ్యక్షులు డాక్టర్ కే. సుబ్బారావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై ఉచితంగా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు, డాక్టర్లు ఇచ్చిన సలహాలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపి, కోశాధికారి డాక్టర్ శివప్రసాద్, క్యాంప్ కన్వీనర్ డాక్టర్ నల్లి పద్మ ఐఎంఏ ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉషా, పింక్ మిషన్ ఐఎంఏ కావలి ప్రెసిడెంట్ డాక్టర్ ఉషారాణి, కావలి పట్టణంలోని పలు గైనకాలజిస్టు, రేడియాలజిస్టులు, డాక్టర్ వెన్నెల రేడియాలజిస్ట్, హైదరాబాద్ చెందిన ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదంగా ముగించారు.


## ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్కు సమ్మె నోటీసు అందించిన అంగన్వాడీలు



**చిత్తూరు పెన్ పవర్ జులై 06**
ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్కు ఆదివారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందించారు. కేంద్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు దేశవ్యాప్తంగా 9వ తేదీ జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయడానికి చిత్తూరు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్కు కార్యాలయ సూపర్డెంట్ ద్వారా సమ్మె నోటీసులను ఏఐటియుసి జిల్లాఅధ్యక్షులు నాగరాజు,ఏ.పీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే.ప్రభావతి, జిల్లా ప్రధానకార్యదర్శి ప్రేమ,కోశాధికారి అరుణ అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాట్లాడుతూ 9వ తేదీ మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జరిగే సార్వత్రిక సమ్మెలో కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం

**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 6**
స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నడుము ఘనంగా నిర్వహించడం జరిగినది. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమాజంలో అణగారిన వ్యవస్థ బలోపేతం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడని అదేవిధంగా నేటి భవిష్యత్ తరాల వారికి ఆయన మార్గదర్శి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్ మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, చందు, పురుషోత్తం,సారధి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుభాష సంస్కృతుల రక్షణను
# ఉద్యమంలా కొనసాగించాలి



**పలమనేరు పెన్ పవర్ జులై 06**
తెలుగుభాష, సంస్కృతుల రక్షణను ఉద్యమంలో కొనసాగించినప్పుడే భాషను కాపాడుకోగలుగుతామని ప్రముఖ శతావధాని కళారత్న ఆముదాల మురళి అన్నారు. ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరం మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తెలుగుభాష రక్షణకు తులసీనాథం నాయుడు దంపతులను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మరో ముఖ్య అతిథి బెంగుళూరు నుండి విచ్చేసిన ప్రముఖ చిత్రవేత్త రమేష్ మాట్లాడుతూ..శాస్త్రీయ ధృక్పథాన్ని కలిగించడానికి మాతృభాషను మంచి సాధనమన్నారు. కడప నుంచి విచ్చేసిన జానమద్ది సాహితీపీఠం నిర్వాహకులు విజయభాస్కర్ మాట్లాడుతూ.. కళామందిరంలో గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేసి పుస్తకాలను చదివించే పనికూడా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి చేయాలన్నారు. సంస్థ అధ్యక్షులు పైనేని తులసీనాథం నాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులలో విలువలు పెంపొందించడానికి పద్యాలు బాగా ఉపయోగ పడుతాయన్నారు. వందకు పైగా పద్యాలు చెప్పిన 50మంది విద్యార్థులకు బహుమతులు అందించడంతో బాటు దా చింతకుంట శివారెడ్డి కడప),ఏనుగు అంకమనాయుడు, మల్లారపు నాగార్జున, టెంకాయల దామోదరం, డాక్టర్ మాధవి, నడ్డినారాయణ (తిరుపతి)ప్రకాష్ రెడ్డి (బెంగుళూరు)సాంబయ్య, విజయలక్ష్మి, రమ్య (పలమనేరు) హేమాద్రి,సుధాకర (ఎస్.ఆర్.పురం) శాంతా భాష్కర్ (చిత్తూరు) డాక్టర్ ఆళ్ల నాగేశ్వరరావు(తెనాలి) కు వార్షికోత్సవ పురస్కారాలు అందించారు.మౌని రచించిన భిన్నధ్రువాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధనంజయు డాబబ మాధవి, పైనేని మురళి,ప్రసాద్, దిలీప్,రమ్య, భారతి, జమున, నరసింహులు, పలమనేరు బాలాజీ, విజేంద్రనాయుడు, వేదవతి, దామోధర్ నాయుడు,మాధవరెడ్డి, శ్రీరామచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా
# అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

### కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు హర్షిస్తున్నారు -మాలేపాటి నాగేశ్వరరావు



**బోగోలు పెన్ పవర్ - జులై 6**
కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు బోగోలు మేజర్ పంచాయతీ లోని బేతనియపేట 194' వ బూత్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం ఆయన సందర్భంగా ప్రజలకు అందిన పథకాలు సమస్యలు తెలుసుకునేందుకు తలపెట్టిన మహోన్నత కార్యక్రమం సుపరిపాలనలో తొలి అడుగు. కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు,వారి యొక్క సమస్యలు అడిగి అధిష్టానానికి తెలియపరిచేలా యాప్ లో నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి చిలకపాటి వెంకటేశ్వర్లు, (ముంతాల వెంకయ్య), కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, యూనిట్ ఇంచార్జి గోచిపాతల సంజయ్, బూత్ కన్వీనర్ మర్లపాటి బాబు, కో కన్వీనర్ ఎండ్లూరి అనిల్, నాయకులు గోసాల శ్యాంసుందర్, ఎండ్లూరి ఫీలోమాన్ రాజ్, అద్దంకి జయనందం, గుంటగాని రాజకుమార్, వినోద్, వంశీ, చంటి, బాబీ, చిట్టి, నితిన్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జియో బిపి యాక్టివ్ పెట్రోల్ 5వ ఆవిర్భావ దినోత్సవం






**వెంకటాచలం, (పెన్ పవర్) జులై 06**
వెంకటాచల మండలం సరస్వతి నగర్ నందు జియో బీపీ యాక్టివ్ పెట్రోల్ 5వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు ఈ కార్యక్రమం ఉద్దేశం జియో బిపి ఆవిర్భవించి ఐదు సంవత్సరములు గడిచిన శుభ సందర్భంగా జియో బీపీ ద్వారా యాక్టివ్ టెక్నాలజీతో కూడిన పెట్రోల్ మరియు డీజిల్ తయారు చేయబడుతుందని జియో బిపి ఏరియా జోనల్ మేనేజర్ అభిలాష్ పేర్కొన్నారు ఈ టెక్నాలజీ ద్వారా ఎక్కువ మైలేజీ మరియు వెహికల్ మెయింటినెన్స్ తక్కువ అవుతుంది అన్నారు. ఈ ఇంధనం ద్వారా ఇతర బంకులతో పోలిస్తే తక్కువగా ఉండి ప్రతి లీటర్ పై డిస్కౌంట్ కలదని ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జియా బిపి ఆపరేటర్ కృష్ణారెడ్డి, సీఐ సుబ్బారావు, మావిళ్ళపల్లి శ్రీనివాసులు నాయుడు, ఏరియా మేనేజర్ అభిలాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## దళితుడి పై దాడి కేసు పై డీఎస్పీ విచారణ

**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 6**
మండలంలోని పునబాక గ్రామానికి చెందిన అమాస దుర్గ (27) అనే మహిళ అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తుల వల్ల అవమానంతో ఆత్మహత్య చేసుకున్నది. ఈ విషయం బయట పడడంతో పునబాక గ్రామానికి చెందిన యాగాని బెన్నీ మృతురాలి బంధువులతో కలిసి పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై మృతదేహంతో నిరసనలు చేపట్టారు. దుర్గ మృతి కి కారకురాలైన వారిని వెంటనే అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆ దళిత వ్యక్తిపై దాడి చేశారు. స్థానిక ఎస్సై కె.నాగరాజు దళితుడుపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు పెళ్ళకూరు పోలీస్ స్టేషన్ కు విచ్చేసి దళితుడి పై దాడి పై విచారణ చేపట్టారు.

# కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు

**కృషి, పట్టుదలకు "ఏకలవ్యుడు" అందరికి ఆదర్శం**

**ఏకలవ్యుని జయంతి వేడుకల్లో పాల్గొన్న**

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 6**

సీని గేయ రచయిత తెలిపినట్లు కృషి, ఉంటే మనుషులు ఋషులౌతారని ఏపని చేపట్టినా పట్టుదల, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని , ఎమ్మెల్యే ముత్తుముల పేర్కొన్నారు. ఒక వ్యక్తి అయినా ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే, దానికి కృషి, పట్టుదల ఎంతో అవసరమని, ఆ కృషి పట్టుదలకు ఏకలవ్యుడే అందరికీ ఆదర్శమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలోని 20వ వార్డు, ఎస్టీ కాలనీలో నిర్వహించిన ఏలవ్యుని జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ద్రోణుని తిరస్కారంతో ఏకలవ్యుడు ఏమాత్రం చెదిరిపోక తిరిగి అరణ్యానికి వెళ్ళి మట్టితో ద్రోణాచార్యుని ప్రతిమను సృష్టించుకుని, ఆ ప్రతిమనే తన గురువుగా భావించి తానే స్వంతంగా విద్య నేర్చుకోవడం ప్రారంభించాడని, అకుంఠిత దీక్షతో శ్రద్ధా భక్తులతో విద్యనభ్యసించిన ఏకలవ్యుడు అపారమైన ప్రతిభను కూడగట్టుకొని ద్రోణుని ప్రియ శిష్యుడైన అర్జునున్ని కూడా మించిపోయాడన్నారు. అదే అకుంఠిత దీక్షతో ఎస్సి ఎస్టీ సంక్షేమం కోసంఎంతోకృషి కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తుందని, ఎస్సి, ఎస్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంఘం సోదరులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమలో ఎస్టీ సంఘం నాయకులు కావడి గురువయ్య, పోలా శ్రీనివాసులు, ఓబురాయి రమేష్, రాగిరి శ్రీనివాసులు, పొలా నాగేశ్వరరావు, పోలా నాగప్రసాద్, బండి వెంకటేశ్వర్లు, ఎంఈవో కావడి వెంకటేశ్వర్లు, మరియు గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేషావలి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, బిల్లా రమేష్, బూనబోయిన చంద్రశేఖర్, బద్రి బాషా, అబ్బు ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకుంటూ! అభివృద్ధిని వివరిస్తూ !!

**- సుపరిపాలనలో తొలి అడుగు**

**కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల**









**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 06**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ రావు ఒంగోలులోని 47, 48 డివిజన్లలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులను సమస్యలను పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ఏడాది పాలన లోనే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. 4000 రూపాయలకు పెన్షన్ పెంచడం, పేదల కోసం అన్న క్యాంటీన్లను పునరుద్ధరించడం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13 వేల రూపాయలు చొప్పున తల్లికి వందనం పథకం కింద నగదు వేయడం జరిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 నుండి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జంతువులకు వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలి - ఎమ్మెల్యే దామచర్ల









**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 06**

పెంపుడు జంతువులతో పాటు వీధులలో సంచరించే జంతువులకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేసి రోగాలకు అడ్డుకట్ట వేయాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. ఆదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని బహుళార్ధ పశు వైద్యశాలలో ఉచిత యాంటీ రేబిస్ టీకాలు కార్యక్రమం నిర్వహించారు. పెంపుడు కుక్కల యజమానులకు జూనోటిక్ వ్యాధులపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం బహుళార్ధ పశువైద్యశాల ఉపసంచాలకులు డాక్టర్ ఎన్ జగత్ శ్రీనివాసులు, జూనోటిక్ వ్యాధులైన రేబిస్, బ్రూ సేల్లోసిస్, యాంత్రాక్స్, బర్డ్ ఫ్లూ, మెదడువాపు మొదలగు వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. విశిష్ట అతిథులుగా ఒంగోలు కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. బి రవి, డి.ఎం.హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, యూనియన్ బ్యాంక్ రీజనల్ డిప్యూటీ జీ.ఎం. రవికుమార్, ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ మెంబర్లు, డి.డి,ఆర్.ఏ.డిఎల్ డాక్టర్ షనీల, బహుళార్ధ పశువైద్యశాల ఏ.డి. డాక్టర్ సురేంద్ర ప్రసాద్, డాక్టర్లు వెంకట్రావు, విజయ్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. జునోసిస్ డే సందర్భంగా సెయింట్ జేవియర్స్ స్కూల్ నందు 9వ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించి ఎమ్మెల్యే దామచర్ల చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ, పంచమ బహుమతులు అందజేశారు. ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ వారు 30 కుర్చీలు బహుమతిగా పశు వైద్యశాలకు అందజేశారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవ కరపత్రము, పెంపుడు కుక్కలకు ట్రీట్మెంట్ ఫైల్స్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదుపరి డాగ్ స్క్వాడ్ వందనాన్ని ఎమ్మెల్యే స్వీకరించి ఉచిత రేబిస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 320 పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. రవి ఆధ్వర్యంలో విజయవంతముగా నిర్వహించారు.

# అవార్డుకు ఎంపికైన ప్రకాశం కళాశాల అధ్యాపకుడు



**కందుకూరు పెన్ పవర్, జూలై 6:**

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్), కందుకూరులో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్గా పని చేస్తున్న ఐ. రామ కోటేశ్వరరావు ఎన్ పి టెల్ బిలీవర్స్ అవార్డును ను అందుకున్నారు. ఇది భారత ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని ఎన్ పి టెల్ స్వయం సంస్థ అందజేసే ప్రతిష్టాత్మక పురస్కారం. ఆయన ఈ ప్రశంస పత్రాన్ని ఐఐటి మద్రాస్ వేదికగా స్వీకరించారు.రామ కోటేశ్వరరావు వరుసగా నాలుగు ఆన్లైన్ టెక్నికల్ కోర్సులు : అడ్వాన్స్డ్ కంప్యూటర్ నెట్వర్క్స్, డేటా మైనింగ్, సాఫ్ట్ కంప్యూటింగ్ పరిచయం, క్లౌడ్ కంప్యూటింగ్ : విజయవంతంగా పూర్తి చేశారు. నిరంతర అభ్యాసానికి నిదర్శనంగా ఈ అవార్డు లభించిందని కళాశాల వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా. కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇలాంటి పురస్కారాలు అధ్యాపకుల నైపుణ్యాలను వెలికితీయడమే కాక, విద్యా ప్రమాణాలను దేశవ్యాప్తంగా చాటిచెప్పే అవకాశాన్ని కల్పిస్తాయి. మా కళాశాల విధానమే అధ్యాపకులను నిరంతరం అభ్యాసం చేయడానికి ప్రోత్సహించడమే. మెరుగైన బోధన అందించేందుకు ఎన్ పీ టెల్ వంటి వేదికలతో వారు నూతన సాంకేతికతను నేర్చుకోవాలి అనే దృక్పథంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ అధ్యాపకుల సాధనలు విద్యార్థులకు ప్రేరణగా మారతాయి. ఈ విజయం ఆధారంగా శిక్షణలు, వర్క్షాప్ల ద్వారా విద్యార్థులకు మరింత ప్రయోజనం కలిగించేలా కార్యాచరణ చేపడతాం అని పేర్కొన్నారు.వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు మాట్లాడుతూ ఇది వ్యక్తిగత గౌరవమే కాక కళాశాల ఖ్యాతిని దేశస్థాయిలో వెలుగులోనికి తీసుకొచ్చే ఘనత. ఇతర అధ్యాపకులకూ ఇది ఉత్తేజాన్ని కలిగిస్తుంది అని అన్నారు.కళాశాల టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది రామ కోటేశ్వరరావుని హృదయపూర్వకంగా అభినందించారు.

## పలుకూరులో సుపరిపాలనలో

# తొలి అడుగు



**కందుకూరు పెన్ పవర్, జూలై 6:**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కందుకూరు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలుకూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుల్లా శ్రీనివాసులు, ఓగూరు గ్రామ తెలుగుదేశం నాయకులు పచ్చవ తిరుపతి స్వామి, తెలుగు యువత నాయకులు రావుల రవి, ఎస్సీ సెల్ నాయకులు రాయపాటి శ్రీనివాసులు, పలుకూరు గ్రామ అధ్యక్షుడు బి.కొండలరావు, యూనిట్ ఇంచార్జ్ ఈదర సుధాకర్ రావు,బూత్ ఇన్చార్జులు బెల్లం వెంకటేశ్వర్లు, తన్నీరు. బాబురావు, మాజీ సర్పంచ్ హరిబాబు, గ్రామ నాయకులు స్వర్ణ శీను, వెంకటేశ్వర రెడ్డి చెంచు రామయ్య సాగునీటి సంఘం ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి,బిల్లా కిషోర్ నాగభూషణం, బాలకోటయ్య, పెదమాల కొండయ్య,చిన్న అంకులు తదితరులు పాల్గొన్నారు.

# మహానేత జయంతిని వాడవాడలా జరపండి

## బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు

**కందుకూరు పెన్ పవర్, జూలై 6:**

మాజీ ముఖ్యమంత్రి సంక్షేమ రథసారథి, పేదల పాలిట దైవం, స్వర్గీయ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని కందుకూరు నియోజకవర్గంలో వాడవాడలా ఘనంగా నిర్వహించాలని వైయస్సార్ పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జయంతి సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, మండల కేంద్రాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి స్వర్ణ యుగ పరిపాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ, పేద వర్గ ప్రజలు, మహిళలు సాధించిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేసుకొని ఆ మహనీయునికి



ఘనంగా నివాళులు అర్పించాలని తెలియజేశారు. పేద ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన విద్య, వైద్యం అందాలని తను ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన కాలంలో ఆరోగ్యశ్రీని, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ విభాగాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు జగనన్న అభిమానులు అందరూ పాల్గొని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి దివ్యాంగులకు, పేదలకు, ఆసుపత్రులలో ఉన్న రోగులకు పాలు పండ్లు పంపిణీ లాంటి కార్యక్రమాలు కూడా చేయాలని తెలిపారు. దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి ఆశయాలను అమలు చేస్తున్న తనయుడు జగనన్నకు పార్టీ శ్రేణులు అండగా నిలబడాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ ప్రత్తిపాటి

## సూపర్ -6తో పాటు.. ప్రజలకోసం చంద్రబాబు మున్ముందు ఎన్నోమంచిపనులు చేస్తారు : ప్రత్తిపాటి







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 06:**
సూపర్ - 6 హామీలతో పాటు... ప్రజలకు ఇవ్వని హామీల్ని కూడా చంద్రబాబు అమలుచేస్తున్నారని, మునుముందు వారి సంతోషం కోసం ముఖ్యమంత్రి ఇంకాఎన్నో మంచిపనులు చేస్తారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా పట్టణంలోని 21, 23, 24 వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ పనితీరు... సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ప్రత్తిపాటి.. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అధికారులు... ఇతర సిబ్బంది పనితీరుపై ప్రత్తిపాటి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం ఫిర్యాదులపై వెంటనే అధికారులతో మాట్లాడిన ప్రత్తిపాటి.. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పథకం లబ్ధి కలిగేలా చూడాలన్నారు. ప్రజలు చెప్పిన అంశంపై స్పందిస్తూ... కాలువల్లో పూడిక తీయడాన్ని ఎందుకు అశ్రద్ధ చేస్తున్నారని ఎమ్మెల్యే మున్సిపల్ సిబ్బందిని ప్రశ్నించారు. వర్షాకాలంలో ఎక్కడా రోడ్లపై వర్షపునీరు నిలవకూడదని, మురుగునీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా డ్రైనేజ్ లను శుభ్రం చేయాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. స్వార్థపరులు..దోపిడీదారుల్ని ప్రజలు దూరం పెట్టాలని, పనిచేసే కూటమిప్రభుత్వానికి మద్దతు తెలపాలని ప్రత్తిపాటి కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, గంజి మోహన్, కంచర్ల శ్రీను, కనమర్లపూడి రమేష్, మసాలా సాంబయ్య, సయ్యద్ మస్తాన్ వలి, తెల్లబాటి మోహనకృష్ణ, కంచర్ల వెంకటేష్, సిల్వర్ హరి, కాటాబత్తుని శ్రీనివాస్, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, పోతురాజు, కౌన్సిలర్ లు మహిళ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**గూడూరు,పెన్ పవర్,జూలై 6:**
గూడూరు అర్బన్ మండల బీజేపీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు కె. దయాకర్ నేతృత్వంలో గూడూరు బీజేపీ కార్యాలయంలో జయంతి కార్యక్రమం జరిగినది. శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ ముఖర్జీ ఆశయాలు దేశానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు, ఇతర నాయకులు గుంజి శ్రీనివాస్ రావు, ఐ. సురేష్ బాబు, నరేంద్ర, గుమ్మడి శ్రీనివాస్, సిహెచ్ శివ, సిహెచ్ నిరంజన్, జి. సాయి పాల్గొన్నారు.

# గూడూరు పట్టణ ప్రజలకు వైద్య సేవలు అభినందనీయం..

## ఎమ్మెల్యే డాక్టర్ పాశిం



**గూడూరు,పెన్ పవర్,జూలై 6**
వాకార్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో, కె.వి హాస్పిటల్ వారి సహకారంతో ప్రముఖ వైద్య నిపుణులతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం అల్లూరు ఆదిశేషా రెడ్డి ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతోమేలు చేస్తాయి. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని, రోగులకు తగిన వైద్య సలహాలు, చికిత్సలు అందించారు.

# శ్రీకాళహస్తి పుస్తక పఠనంపై అవగాహన



**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జూలై 6**
శ్రీకాళహస్తి పట్టణ బాలికల ఉన్నత పాఠశాలలో పుస్తక పఠనంపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా డీఎస్పీ నరసింహమూర్తి హాజరై విద్యార్థులకు పుస్తక పఠనపు ప్రాధాన్యం, బాల కార్మిక నిర్మూలన, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. చదువుతో ఉన్న ప్రాముఖ్యతను ఉదాహరణలతో తెలియజేశారు.

## అభివృద్ధి చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

**బోగోలు పెన్ పవర్ జులై 6**
బోగోలు మండలం కోవూరుపల్లి, మరియు ఉమామహేశ్వరపురం గ్రామ పంచాయతీల నందు కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటకృష్ణారెడ్డి మరియు బోగోలు మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆదేశాలు మేరకు ఆదివారం కోవూరుపల్లి పంచాయతీ చెందిన క్లస్టర్ 9 కో కన్వీనర్ గా నియమించబడిన ఇందుపూరి రామ్మోహన్ రెడ్డి, ఉమామహేశ్వరపురం గ్రామ పంచాయతీ కి చెందిన టీడీపీ నాయకులు గట్టాల సుబ్బయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అయిన సందర్భంగా ప్రజలకు అందిన పథకాలు సమస్యలు తెలుసుకునేందుకు తలపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు. కార్యక్రమం సందర్భంగా బూత్ నెంబర్ 170, 171, 184, 185 లో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి వివరించారు.



# ఆత్మహత్యకు యత్నించిన మహిళ

## వేగంగా స్పందించి మహిళ ప్రాణాలను కాపాడిన వేటపాలెం ఎస్సై జనార్ధన్
## ఎస్సై స్పందించిన తీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు
## ఎస్సైని వారి సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్



**వేటపాలెం, పెన్ పవర్, జూలై 06**
సమస్యకు పరిష్కారం ఆత్మహత్య కాదని వేటపాలెం ఎస్సై జనార్ధన్ హితవు పలికినారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలోని కోనేటి నగర్ కి చెందిన వివాహిత మహిళ శనివారం ఆత్మహత్యకు యత్నించగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాలతో త్వరిత గతిన స్పందించిన వేటపాలెం ఎస్సై జనార్ధన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మహిళ ఉన్న ప్రదేశానికి చేరుకొని ఆమెను రక్షించారు. వివరాలలోకి వెళితే వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెంలోని కోనేటి నగర్ కి చెందిన పొట్లూరి నందిని (27 సం.లు) కుటుంబ వివాదాల నేపథ్యంలో శనివారం ఉదయం ఆత్మహత్య చేసుకునేందుకు ఇంటి నుంచి వెళ్లిపోయినది. ఆమె కుటుంబ సభ్యుల నుండి సమాచారం తెలుసుకున్న వేటపాలెం ఎస్సై జనార్ధన్ జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు త్వరితగతిన స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని జిల్లా ఐటీ కోర్ విభాగం ఇచ్చిన సమాచారంతో మహిళ ఉన్న ప్రదేశాన్ని గుర్తించినారు. వేటపాలెం ఎస్సై తన సిబ్బందితో వేగంగా ఆ ప్రదేశానికి చేరుకొని కొత్త కాలువలో పడి ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నిస్తుండగా ఆ మహిళను కాపాడినారు. ఆమె ఆత్మ హత్యకు పాల్పడడానికి దారి తీసిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని హితవు పలికి, సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆమెకు భరోసా కల్పించారు. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక సమస్య ఉంటుందన్నారు. ఆత్మహత్య చేసుకుంటే సమస్యలు పరిష్కారం కావని, ప్రతి సమస్యకు పరిష్కార మార్గం తప్పకుండా ఉంటుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. వేటపాలెం ఎస్సై జనార్ధన్ స్పందించిన తీరు పట్ల మహిళా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వేగంగా స్పందించి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని మహిళ ప్రాణాలను కాపాడిన వేటపాలెం ఎస్సైని వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# రోటరీ క్లబ్ అధ్యక్షునిగా పార్థసారథి







**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 6 :**
రోటరీ క్లబ్ 2025 - 2026నూతన అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది పసుపులేటి పార్థసారథి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హాజరయ్యారు,మరియు రోటరీ జిల్లా గవర్నర్ హరిణి రవీంద్రనాథ్ ,నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు,స్థానిక రోటరీ భవన్లో జరిగిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శిగా పి .సుధాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులకు మాజీ రోటరీ సభ్యులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రత్తిపాటి పుల్లారావు గారి ఆధ్వర్యంలో త్వరలో పేట నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రానున్న హెల్త్ చెక్ అప్ ఏ టి ఎం

## ప్రత్తిపాటి పుల్లారావు పై పలువురు ప్రముఖుల ప్రశంసలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 06:**
నియోజకవర్గంలోనీ ప్రజలందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారి ఆధ్వర్యంలో డి హెచ్ ఓ ఎస్ (దండమూడి హెల్త్ ఆఫీస్ సర్వీసెస్) హెల్త్ చెక్ అప్ ఏ టి ఎం యంత్రాన్ని త్వరలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు. 15 లక్షల రూపాయల వ్యయంతో కూడిన ఈ యంత్రం ద్వారా 43 రకాల ఆరోగ్య పరీక్షలను చేసి, నివారణా చర్యలను కూడా నిపుణులు సూచించే విధంగా , త్వరలో ప్రత్తిపాటి గార్డెన్ నందు ఈ యంత్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్రం ద్వారా షుగర్ రాండమ్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్, బీపీ, హార్ట్ బీట్, ఆక్సిజన్ లెవెల్స్ చెకప్, బి ఎం ఐ పరీక్ష,డిజిటల్ హెల్త్ రిపోర్ట్ వంటి అధునాతన పరీక్షలను తక్కువ సమయంలో,తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు అందించనున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడం, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, రోగాలను త్వరగా గుర్తించడం వంటి సేవలే లక్ష్యంగా ఈ బృహత్తర యంత్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. డి హెచ్ ఓ ఎస్ యంత్ర పనితీరును సందర్శించి, ప్రత్తిపాటి సేవలను ప్రశంసించిన పలువురు ప్రముఖులు డి హెచ్ ఓ ఎస్ హెల్త్ చెక్ అప్ ఏ టి ఎం యంత్రాన్ని పలువురు ప్రముఖులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా యంత్ర పనితీరును పరిశీలించిన ప్రతీ ఒక్కరూ ప్రత్తిపాటి పుల్లారావు గారి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అతి తక్కువ సమయంలో 43 రకాల పరీక్షలను చేయడం, అలాగే ఆ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను నిముషాల వ్యవధిలో అందించే ఇటువంటి అధునాతన యంత్రాన్ని ఏర్పాటు చేసిన ప్రత్తిపాటి పుల్లారావు అభినందనీయుడని డి ఎస్ పి నాగేశ్వరరావు తెలిపారు. అలాగే మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, తహసీల్దారు హుస్సేన్, పట్టణ సి.ఐ పి.రమేష్, రూరల్ సి ఐ బి. సుబ్బా నాయుడు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ముద్దన రమేష్, రాష్ట్ర పార్టీ డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ ముప్పాళ్ల హనుమంతరావు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ చిగురుపాటి రామారావు, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ రామకృష్ణ , ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, న్యూట్రిషనిస్ట్ మారెళ్ల ఇందిర తదితరులు యంత్రాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఈ సేవలను త్వరలో ప్రత్తిపాటి గార్డెన్ నందు ఏర్పాటు చేయబోతున్నట్లు హెల్త్ క్యాంపుల ఆర్గనైజర్ కంచర్ల శ్రీనివాసరావు తెలిపారు.

## పొదిలిలో ఘనంగా

# మొహరం పండుగ ఉత్సవాలు

**పొదిలి, పెన్ పవర్, జులై 6**
పొదిలిలో మొహరం పండుగ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి పండుగలో భాగంగా ఆదివారం నాడు పెద్ద షరగత్ ను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా పీర్లను పట్టణ పురవీధుల్లో ఊరేగించారు ముందుగా పట్టణంలోని రిటైర్డ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ ముల్లా నాయబ్ రసూల్, ఫాతి మున్నిసా దంపతులు పేర్లకు నీళ్లు పోసి, ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు ముల్లా బడే, ముల్లా జిలాని, ముల్లా ఖయ్యూం, మాజీ వార్డు సభ్యులు రోడ్ల శ్రీను, వెలుగోలు శ్రీను, వీరిశెట్టి సురేష్, వై రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 6**
ఆదివారం ఉండవల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మర్యాద పూర్వకంగా వారితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురుంచి ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ వివరించారు,సంవత్సర పాలనలో బాపట్ల నియోజకవర్గంలో ఇప్పుడు వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్య మంత్రి కి నరేంద్ర వర్మ తెలియచేశారు. అదే విధంగా రాబోయే రోజుల్లో బాపట్ల నియోజకవర్గంలో ఉన్న సమస్యలు మరియు రాబోయే రోజుల్లో వివిధ శాఖల వారీగా చెప్పట్టే రూ. 97,18,00,000/- ల అభివృద్ధి కార్యక్రమాల మీద సిద్ధం చేసిన ప్రణీలికలను మరియు ప్రతిపాదానలను ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అందచేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే %ఆ%4 లో భాగంగా బాపట్ల పట్టణం లోని బెతని కాలినిలో నివాసం ఉంటున్న చిన్నారులు సందీప్, హేమ లను నరేంద్ర వర్మ దత్తత తీసుకున్న విషయం ని ప్రస్తావించి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## 19 మందికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



**చిత్తూరు పెన్ పవర్ జూలై 06**

నియోజకవర్గ పరిధిలోని 19 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. ఆదివారం సాయంత్రం లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయం, ప్రజాదర్బార్ లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందిన వారికి ఆర్థికంగా సాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. మొత్తం 19 మంది లబ్ధిదారులకు సంబంధించి 13లక్షల 75వేల 362 రూపాయల మెగా చెక్కును ఎమ్మెల్యే అందించారు. నియోజకవర్గ పరిధిలో చిత్తూర్ అర్బన్ కి సంబంధించి తొమ్మిది మంది, చిత్తూరు రూరల్ కు సంబంధించి 7మంది, గుడిపాల మండలం పరిధిలో ముగ్గురికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాజూరు బాలాజీ, జయచంద్ర నాయుడు, ఈశ్వర్, మోహన్ రాజ్, సీఎం విజయ, రఘు, విజయేంద్రవర్మ, వరదా, మోహన్ రెడ్డి, కంద తదితరులు పాల్గొన్నారు.

## జగ్గరాజు పల్లి లో అంగన్వాడి సేవలు భేష్!

### ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జూలై 6**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈరోజు జగరాజుపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలలో అందుతున్నాయా లేదా ఇంకా ఎటువంటి సేవలు అవసరము అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసిడియస్ వారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ అయిన గర్భవతులకు సీమంతాలు, 7 నెలలో ఉన్న పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాల పిల్లలకి అక్షరాభ్యాసం, పోషక పదార్థాలు పంపిణీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా జరిపించారు. అంగన్వాడి సెంటర్ ని సందర్శించి అంగన్వాడి సెంటర్ కు బోర్వెల్, ట్యాంక్, పెయింటింగ్స్, అవుట్డోర్ ప్లే మెటీరియల్ అందజేశామని తెలియజేశారు. ఈ సందర్భంలోనే జగరాజు గ్రామ అంగన్వాడీ కేంద్రానికి జాతీయస్థాయి పురస్కారం అందినందుకు అంగన్వాడీ కార్యకర్త బుజ్జమ్మ ను, సహాయకురాలు లక్ష్మి ని శాలువ తో సన్మానించారు. సూపెర్వైసోర్, సీడీపీఓ లను అభినందించారు.

## మారం రెడ్డి పల్లి లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కరపత్రాల పంపిణీ ..



**సీతారామపురం పెన్ పవర్ – జూలై 6**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న తరుణంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సీతారామపురం మండలంలోని మారంరెడ్డి పల్లి పంచాయతీ పరిధిలోని ఇంటింటికి తిరగి ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి తెలియజేస్తూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల టిడిపి సీనియర్ నాయకుడు గాజులపల్లి చంద్ర రెడ్డి, మాజీ జడ్పిటిసి కలవెల జ్యోతి లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి జిల్లాలో మొట్టమొదటి స్థానంలో నిలపాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని అందరూ కొనియాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కలివెల బాలస్వామి, మారంరెడ్డిపల్లి గ్రామ బూత్ కన్వీనర్ మంకెన గురవయ్య టిడిపి నాయకులు కలివేల బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ మెంబర్ పేరూరు శంకర్ కుమార్తె యశస్విని పేదలకు వస్తు సామాగ్రి పంపిణీ









**కావలి పెన్ పవర్ జూలై 6:**

కావలి పట్టణంలో రోటరీ క్లబ్ మెంబర్ పేరూరి శంకర్ కుమార్తె యశస్విని ద్వారా కావలి పట్టణంలోని వెంగయ్యగారి పాలెం గిరిజన కాలనీ వాసులకు ఆదివారం పేదవారికి అవసరమైన నిత్యవసర వస్తువులైన దుప్పట్లు ఆహారము తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పేరూరి శంకర్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎటువంటి కార్యక్రమాల్లో గతంలో ఎన్నో నిర్వహించామని, ఇప్పుడు కూడా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని రోటరీ క్లబ్ తరపున రానున్న రోజుల్లో మరి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏ. రమేష్ రెడ్డి కార్యదర్శి జి. రమేష్ రెడ్డి మరియు శంకర్ కుటుంబ సభ్యులు గిరిజన కాలనీవాసులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి

## సి.ఐ.టి.యు డిమాండ్



**గూడూరు, పెన్ పవర్, జూలై 6**

కార్మిక హక్కులను హరించి, కార్మిక వర్గానికి తీవ్ర నష్టాన్ని కలిగించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లు మరణ శాసనంగా మారాయని, వెంటనే రద్దు చేయాలని సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు జి. బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఆదివారం గూడూరు సి.ఐ.టి.యు కార్యాలయంలో జరిగిన ప్రజాసంఘాల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ కోడ్‌ల వలన కార్మిక సంఘాల శక్తి తగ్గుతుందని, పలు హక్కులు కోల్పోతారని పేర్కొన్నారు. కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, గ్రాడ్యుటీ వంటి ప్రయోజనాలు కార్మికులకు అందకుండా పోవచ్చని హెచ్చరించారు. యజమానులకు అధిక అధికారం, మహిళల రాత్రి పూట పని, 12 గంటల పని వేళలు వంటి ప్రమాదకర మార్పులు ఉన్నాయని చెప్పారు. జూలై 9న దేశవ్యాప్తంగా జరగనున్న కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పామంజి మణి అధ్యక్షత వహించగా, మండల కార్యదర్శి బీ.వీ. రమణయ్య, జోగి శివకుమార్, ఇంద్రావతి, ప్రభావతి, ఉష, సుబ్బయ్య, రామయ్య, అడపాల ప్రసాద్, భాస్కర్ రెడ్డి, మధు, బండి కిష్టయ్య, జిలాని, నారాయణ, ముత్యాలయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న- భారతీయ కిసాన్ సంఘ్



**నాయుడు పేట, పెన్ పవర్, జూలై 6**

నాయుడుపేట మండలం అరవపెరిమిడి గ్రామంలో రైతులుతో భారతీయ కిసాన్ సంఘ్ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో రైతులు సమస్యలు గురించి చర్చించడం జరిగింది. అలాగే తుఫాన్ కు దెబ్బ తిన్న పంటలు కు నష్టం దానికి రావలసిన పరిహారం ఇంకనూ విడుదల కాని విషయం, యూరియా కొరత, కరెంటు సక్రమంగా రాని విషయం, అలాగే ఆ గ్రామ రైతు సమస్యలు గురించి చర్చించడం జరిగింది, అలాగే గ్రామ కమిటీలు నిర్మించడం విషయాలు చర్చించి తగు సూచనలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశం లో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్య దర్శి పాదర్తి రాజారెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ కొమ్మనగుంట శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ఇండ్ల శశికిరణ్, ఓజిలి మండల కమిటీ అధ్యక్షులు భూపతి గోవిందు, తల్వాయిపాటి ప్రసాద్ , ఆ గ్రామ కమిటీ నాయకులు మదనాంబెటి శ్రీనివాసులు మరియు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ముగిసిన మొహరం వేడుకలు

### సీతారాంపురంలో సలాం అందుకున్న పీర్లు

### జనసంద్రమైన ప్రధాన వీధి....







**సీతారాంపురం పెన్ పవర్ జూలై 6**

మండలంలోని గ్రామాల్లో ఆదివారం మొహరం ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే సీతారాంపురం లో ఆదివారం జరిగిన పీర్లు ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. సీతారాంపురం పెద్ద సరిగెత్తు లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున సీతారాంపురం పీర్లు ఓవైపు నారాయణప్ప పేట తురకపాలెం పీర్లు మరోవైపు ఉండి సలాం అందుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సైతం ఇదే రీతిలో సలాం అందుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ యువత పీర్లను ఊరేగించారు. పేర్లపై బొరుగులు చల్లారు. పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు సీతారాంపురం ప్రధాన వీధి జనసంద్రమైనది. పోలీసులు నడుమ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్– (ఆర్సీ ఇంచార్జ్) జూలై 6**

తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా పలు ఆలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని గీతా మందిరంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే శివాలయం వీధిలోని గాలి గంగమ్మ దేవాలయంలో జరిగిన అభిషేకం కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ షేక్ సిరాజ్ భాషని సన్మానించిన పెద్దిరెడ్డి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 6**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పుంగనూరు శాసనసభ్యులు, శ్రీడా. పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసిన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ షేక్ సిరాజ్ భాష ,వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన షేక్ సిరాజ్ భాషనుపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సన్మానించారు. ఈ, కార్యక్రమంలో కామివెంకటేశ్వర్లు, ఇలియాస్, బషీర్,ఇస్మాయిల్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల పాల్గొన్నారు

**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 6 :**

శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ధర్మ రాజుల స్వామివారిని దర్శించుకున్నారు. అగ్నిగుండాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సాయంకాలం జరిగే అగ్నిగుండంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులను కోరారు.



# ప్రకాశం బ్యారేజిలో దూకి ప్రైవేట్ స్కూల్ డైరెక్టర్ ఆత్మహత్య..



**హైదరాబాద్ పెన్ పవర్:** సత్తెనపల్లికి చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ ఓనర్ ప్రకాశం బ్యారేజిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. శనివారం ( జులై 5 ) ఇంటి నుంచి కనిపించకుండా పోయిన భవిష్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీధర్ విజయవాడలోని ప్రకాశం బ్యారేజీలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులే శ్రీధర్ ఆత్మహత్యకు కారణమని భావిస్తున్నారు. పోలీసులు ప్రకాశం బ్యారేజిలో గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం లభ్యమైనట్లు సమాచారం. ఈమేరకు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు పోలీసులు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. శ్రీధర్ ఆత్మహత్యతో అతని కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటన పట్ల శ్రీధర్ సన్నిహితులు, స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# జగన్ చిత్తూరు టూర్.. పోలీసులకు మరో సవాల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో అధికార, విపక్షాల మధ్య ఎత్తులు పైఎత్తులతో రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. అయితే రెండు పార్టీల పోరులో పోలీసులు నలిగిపోతున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా మాజీ సీఎం జగన్ జిల్లాల పర్యటనలు పోలీసులకు పెను సవాల్ విసురుతున్నాయి. విపక్ష హోదా లేకపోయినా, మాజీ సీఎం హోదాలో జగన్ కు జడ్ ప్లస్ భద్రత కల్పిస్తున్నారు. అయితే తాను సీఎంగా ఉండగా, ఎంత మంది సిబ్బందితో భద్రత కల్పించారో, ఇప్పుడు కూడా అంతేమంది పోలీసులను నియమించాలని జగన్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తన మాస్ ఫాలోయింగు వల్ల సెక్యూరిటీ సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రస్తుతం ఉన్న పోలీసులు జనాన్ని నియంత్రించలేకపోతున్నారని జగన్ వాదిస్తున్నారు. అందువల్ల సెక్యూరిటీని పెంచాలని పదే పదే ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అయితే నిబంధనల పేరుతో మాజీ సీఎం జగన్, వైసీపీ అభ్యర్థలను ప్రభుత్వం తిరస్కరిస్తోంది. కేంద్ర హోం శాఖ గైడ్ లైన్స్ ప్రకారం జడ్ ప్లస్ కేటగిరి కింద ఎంతమందితో భద్రత కల్పించాలో అంతేమందిని కేటాయిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇదే సమయంలో ఎన్నికల నిబంధనావళిని అతిక్రమించి గుంటూరు మిర్చియార్డుకు వెళ్లారని కొంతమందిని, మాజీ సీఎంకు ప్రాణ హాని లేదని మరికొందరిని తగ్గించిందని అంటున్నారు. దీంతో ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తన భద్రతను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ సీఎం తరుపున ఆయన పార్టీ న్యాయపోరాటం చేస్తోంది. ఇక గత నెలలో పల్నాడు జిల్లా పర్యటనలో చోటుచేసుకున్న అపశ్రుతులకు కూడా పోలీసులే కారణమంటూ వైసీపీ ఆరోపిస్తోంది. సత్తెనపల్లి నియోజకవర్గంలోని రెంటపాళ్ల గ్రామానికి జగన్ వెళ్తానంటే మూడు కార్లు వంద మందికి మాత్రమే అనుమతిస్తామని పోలీసులు చెప్పడం, పోలీసుల సూచనలను బేఖాతరు చేస్తూ జగన్ భారీ ర్యాలీగా పర్యటనకు వెళ్లడంతో వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ వ్యూహానికి కౌంటర్ గా నెల్లూరు పర్యటనకు వైసీపీ దరఖాస్తు చేస్తే అనుమతిచ్చినట్లే ఇచ్చి ర్యాలీకి అవకాశం లేకుండా ప్రభుత్వం ఎత్తుగడ వేసింది. నెల్లూరు సెంట్రల్ జైలులో ములాఖత్ కోసం జగన్ పర్యటించాల్సివుండగా, సెంట్రల్ జైలుకు పది కిలోమీటర్ల దూరంలో హెలిపాడ్ ఏర్పాటుకు వైసీపీ దరఖాస్తు చేసింది. అయితే ప్రభుత్వం వ్యూహాత్మకంగా పావులు కదిపి సెంట్రల్ జైలు పక్కనే హెలిపాడ్ కు అనుమతిచ్చారు. దీంతో ర్యాలీకి అవకాశం లేకపోవడంతో జగన్ తన పర్యటనను వాయిదా వేసుకున్నారు.

ఇక ప్రభుత్వ వ్యూహానికి ప్రతివ్యూహంగా జగన్ ఎత్తుగడ వేశారు. తన పర్యటనకు ప్రభుత్వం తప్పనిసరిగా అంగీకరించేలా దరఖాస్తు చేయించారు. చిత్తూరులోని తోతాపురి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే డిమాండు చేస్తూ 9వ తేదీన పర్యటనకు దరఖాస్తు చేశారు. ఆ రోజు చిత్తూరు జిల్లాలో బంగారుపాళ్యం మార్కెట్ కమిటీకి మాజీ సీఎం వస్తున్నారని, దాదాపు 10 వేల మంది రైతులు కూడా హాజరయ్యే అవకాశం ఉన్నందున అవసరమైన అనుమతితోపాటు భద్రత చర్యలు తీసుకోవాలని వైసీపీ పోలీసులను కోరింది. దీంతో ప్రభుత్వం కోర్టులో బంతి వేసినట్లైంది. నెల్లూరు పర్యటనను వ్యూహాత్మకంగా అడ్డుకున్న టీడీపీ ప్రభుత్వం.. జగన్ చిత్తూరు టూర్ కు ఎలా చెక్ పెడుతుందా? అనే చర్చ ఆసక్తి రేపుతోంది. జగన్ చిత్తూరు టూరుపై పోలీసులు ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదని అంటున్నారు. కానీ, 10 వేల మందితో సభకు అనుమతి ఇవ్వాలనే వినతిని అంగీకరించే పరిస్థితి లేదంటున్నారు. అయితే వైసీపీ మాత్రం వ్యూహాత్మకంగానే పోలీసులను, ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా దరఖాస్తు చేసిందని చెబుతున్నారు. అయితే హెలిపాడ్ ఎక్కడ పెట్టేది తేలకపోవడంతో జగన్ టూరుపై ఇంకా పోలీసులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదంటున్నారు. మొత్తానికి వైసీపీ వ్యూహాత్మకంగానే పోలీసులను సవాల్ చేసేలా వ్యవహరిస్తోందని అంటున్నారు.

# ఐటీ రంగంలో సంచలనం: ఇన్ఫోసిస్ ఉద్యోగులకు "హెచ్చరిక" ఈమెయిళ్ళు




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశ ఐటీ రంగంలో ప్రముఖ సంస్థ ఇన్ఫోసిస్ మరో కీలక నిర్ణయంతో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఐటీ ఉద్యోగులు అధిక పని ఒత్తిడితో సతమతమవుతున్న నేపథ్యంలో సంస్థ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో ప్రతిపాదించిన "వారానికి 70 గంటల పని" సూత్రానికి భిన్నంగా, ఉద్యోగుల పని సమయాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.

**నారాయణమూర్తి ప్రతిపాదన – వాస్తవ పరిస్థితి**

గతంలో నారాయణమూర్తి ఉద్యోగులు వారానికి 70 గంటలు అంటే రోజుకు సగటున 9.15 గంటలు మాత్రమే పని చేయాలని సూచించారు. అయితే, ఇన్ఫోసిస్ మానవ వనరుల విభాగం గుర్తించిన దాని ప్రకారం వాస్తవంలో చాలా తక్కువ మంది ఉద్యోగులు మాత్రమే ఈ మార్గదర్శకాలను పాటిస్తున్నారు. ముఖ్యంగా రిమోట్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ గంటలు పని చేస్తున్నట్లు తేలింది.

**ఓవర్‌టైమ్‌కు "వార్నింగ్" ఈమెయిల్స్**

ఈ సమస్యను పరిష్కరించడానికి, ఇన్ఫోసిస్ ఒక ప్రత్యేక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఉద్యోగులు రోజుకు 9.15 గంటలకు మించి పని చేస్తే, వారికి ఆటోమేటెడ్ హెచ్చరిక ఈమెయిల్స్ పంపబడతాయి. ఈ చర్య వెనుక ప్రధాన ఉద్దేశ్యం ఉద్యోగులు తమ ఆరోగ్యంపై దృష్టి సారించేలా ప్రోత్సహించడమే.

**ఉద్యోగుల ఆరోగ్యానికి ప్రాధాన్యత**

ఎక్కువ సమయం పని చేయడం వల్ల ఉద్యోగుల్లో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఇన్ఫోసిస్ గుర్తించింది. దీర్ఘకాలంలో సంస్థలో కొనసాగాలంటే, ఉద్యోగులు పని, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యతను పాటించడం అత్యవసరం అని %ఎ=% ఈమెయిల్స్ ద్వారా స్పష్టం చేసింది.

**3.23 లక్షల ఉద్యోగులపై ప్రభావం**

ఇన్ఫోసిస్ తీసుకున్న ఈ కొత్త నిర్ణయం సుమారు 3.23 లక్షల మంది ఉద్యోగులపై ప్రభావం చూపనుంది. సంస్థ ఉద్యోగుల నిబద్ధతను ప్రశంసిస్తూనే, వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.

**ఉద్యోగ ప్రపంచంలో మారుతున్న ధోరణులు**

ఇన్ఫోసిస్ తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని ఆశిస్తున్నారు. భారత ఐటీ రంగంలో ఇది ఒక సానుకూల అడుగుగా భావించబడుతోంది. "ఉద్యోగుల ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదు" అనే మంత్రాన్ని ఇన్ఫోసిస్ ముందుకు తీసుకెళ్తోంది. ఈ పరిణామం మిగతా ఐటీ సంస్థలకు కూడా ఒక మార్గదర్శకంగా నిలుస్తుందో లేదో వేచి చూడాలి.

# 'ఉచిత బస్సు.. అంత ఈజీ కాదు' కూటమికి పెద్ద సవాలే..



**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం ఒకటి. గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి ఈ పథకం ఎప్పుడెప్పుడు అమలు చేస్తారా? అని అంతా ఎదురుచూస్తున్నారు. ఏడాదిగా అనేక అధ్యయనాలు చేసిన ప్రభుత్వం ఎట్టకేలకు ఉచిత బస్సు పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చేనెల 15 నుంచి ఉచిత బస్సు పథకం అమలులోకి తీసుకువస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అయితే ఉచిత బస్సు పథకం కోసం ప్రభుత్వం ఏమైనా కొత్త చర్యలు తీసుకుంటున్నదా? లేదా? అనే విషయమే ఆసక్తిరేపుతోంది. ఉచిత బస్సు పథకం అమలు కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపై ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీల్లో ప్రస్తుతం మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు అవుతోంది. ప్రధానంగా కర్ణాటక, తెలంగాణల్లో ఉచిత బస్సు పథకంపై మిశ్రమ స్పందన కనిపిస్తోంది. ఉచితం అనగానే అవసరం లేని ప్రయాణాలు అధికమవడంతో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంటున్నారు. కర్ణాటకలో ఈ పథకం అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన ఓ ఎమ్మెల్యే ఉచిత బస్సు పథకంతో ఉపయోగం లేదని, రద్దు చేయడమే బెటరు అన్న ప్రకటన చేయడం ఆ మధ్య పెద్ద చర్చకు దారితీసింది. అయితే చెన్నై నగరంలో ఉచిత బస్సు వల్ల మహిళ ఆర్థిక స్వావలంబన పెరిగిందని కొన్ని సర్వేలు వెల్లడించాయి. దీంతో అన్నివిధాలుగా అధ్యయనం చేసిన ప్రభుత్వం ఏపీలో ఈ పథకాన్ని అమలు చేసే విధానంపై మార్గదర్శకాలు తయారు చేస్తోంది. ఇప్పటివరకు అధికారికంగా దీనిపై ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ కార్మిక సంఘాలు మాత్రం ఉచిత పథకం అమలు చేయడం కత్తిమీద సామేనంటూ ప్రకటనలు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న బస్సులు, సిబ్బందితో ఉచిత ప్రయాణం పథకం అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదని చెబుతున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో సగటున 40 నుంచి 45 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ఇందులో మహిళా ప్రయాణికులు సగం మంది ఉంటారని ఓ అంచనా. అయితే ఉచిత పథకం అమలులోకి వస్తే మహిళా ప్రయాణికుల సంఖ్య రెండు, మూడు రెట్లు పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. తెలంగాణ, కర్ణాటకల్లో ఉచిత ప్రయాణ పథకం వల్ల ఆక్యుపెన్సీ బాగా పెరిగిందని అధ్యయనాలు ఉన్నాయంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఏపీలో సమస్యల్లేకుండా ఉచిత బస్సు పథకం అమలు చేయాలంటే కొన్ని చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు సూచిస్తున్నాయి.

అదనంగా మూడు వేల బస్సులు, 10 వేల మంది సిబ్బందిని నియమించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. ప్రస్తుతం ఉన్న రద్దీ డబుల్ అయ్యే అవకాశాలు ఉన్నందున సిబ్బందిపై భారం పెరగకూడదని, అదనపు ట్రిప్పులు వేయాల్సివుంటుందని అభిప్రాయపడుతున్నారు. అయితే ఆర్టీసీ, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల వల్ల అదనపు బస్సులు, సిబ్బందిని నియమించే అవకాశాలుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు కాలుష్యాన్ని అదుపు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం కొత్తగా విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతోంది. కొద్దిరోజుల్లో రాష్ట్రానికి కొత్తగా 700 ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయని అంటున్నారు. అయితే వీటిలో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తారా? లేదా? అనేది కూడా తెలియడం లేదని అంటున్నారు. మొత్తానికి ఉచిత బస్సు పథకం అమలు చేయాలంటే ప్రభుత్వం కొత్త వనరులు సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందనే సూచనలు వస్తున్నాయి.

# ఖమేనీ కనిపించారోచ్.. ఇజ్రాయెల్, అమెరికా ప్రతీకారం తీర్చుకుంటాయా?



**హైదరాబాద్ పెన్ పవర్:** అణు చర్చలు విఫలం.. ఇజ్రాయెల్ తో సంఘర్షణ.. మరోవైపు స్వదేశంలో వ్యతిరేకత.. ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి.. ఇంకోవైపు అమెరికా–ఇజ్రాయెల్ ఎప్పుడు దాడి చేసి చంపేస్తాయో అన్న భయాందోళనలు.. దీంతో గుర్తుతెలియని ప్రదేశంలోకి వెళ్లిపోయారు ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీ. ఇరాన్ లో తిరుగులేని నాయకుడు అయిన ఆయనపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిప్పులు చెరిగారు. ఖమేనీ ఏ కలుగులో దాక్కున్న సంగతీ తమకు తెలుసని.. ఆయన పని పడతామని హూంకరించారు. కానీ, ఉద్రిక్తతలు చప్పున చల్లారడంతో ఖమేనీ బయటకు వచ్చారు. దాదాపు 20 రోజుల తర్వాత ఖమేనీ బహిరంగ ప్రపంచానికి కనిపించారు. ఇరాన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో ఇరాన్ ప్రజలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా భీకర దాడులు చేసిన నష్టం గురించి కథనాలు వస్తున్న వేళ.. ఇరాన్ మళ్లీ పుంజుకుంటుందనే అంచనాల మధ్య... ఖమేనీ ఉనికి చాటుకోవడం చర్చనీయమైంది. శనివారం మొహర్రం.. దీంతో ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో జరిగిన మతపరమైన కార్యక్రమానికి ఖమేనీ హాజరయ్యారు. ఇరాన్ షియా దేశం అనే సంగతి తెలిసిందే. బలిదానానికి గుర్తుగా షియా ముస్లింలు మొహర్రం జరుపుకొంటారు. పండుగ నేపథ్యంలోనే ఖమేనీ బయటకు వచ్చారు. షియా ముస్లింలకు మొహర్రం చాలా ముఖ్యమైనది. ఈ సందర్భంగా సంతాప దినాలు నిర్వహిస్తారు. వీటిలోనే ఖమేనీ కనిపించారు. మొహర్రం జరుపుకొంటున్న హాలులోకి ఖమేనీ ప్రవేశిస్తున్న ఫొటోలను ఇరాన్ స్టేట్ టీవీ మీడియాకు విడుదల చేసింది. షియా ప్రాబల్య ఇరాన్ లో మొహర్రం కార్యక్రమాలకు ఖమేనీ తప్పక హాజరవుతారు. సంప్రదాయ నల్ల దుస్తులు ధరించి పాల్గొంటారు. దీంతో ప్రజలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. గత నెల 14 ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధం మొదలైంది. ఆ వెంటనే ఖమేనీ గుర్తుతెలియని ప్రదేశానికి వెళ్లిపోయారు. కేవలం వాయిస్ రికార్డులను బయటకు విడుదుల చేశారు. మరిప్పుడు ఇజ్రాయెల్–అమెరికా ఎలా స్పందిస్తాయో చూడాలి.

# కేరళకు చేరుకున్న బ్రిటీష్ ఇంజినీర్లు.. యూకే F-35 ప్యాకప్



**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిటన్ రాయల్ నేవీకి చెందిన ఎఫ్–35బీ (%ఖీ–35దీ%) యుద్ధ విమానం కేరళలోని తిరువనంతపురం విమా నాశ్రయంలో సాంకేతిక సమస్యల కారణంగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ విమానానికి మరమ్మతులు చేసి, తిరిగి తరలించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో ఫైటర్ జెట్ మరమ్మతు పనులను చేపట్టేందుకు యూకే నుంచి 24 మంది ఏవియేషన్ ఇంజినీర్ల బృందం ప్రత్యేక పరికరాలతో ఆదివారం రాయల్ ఎయిర్ ఫోర్స్ A400M విమానంలో కేరళకు చేరుకుంది. దీంతో విమానాన్ని మరమ్మత్తుల కోసం హ్యాంగర్‌కు తరలించారు. రానున్న రోజుల్లో దీన్ని సీ–17 గ్లోబ్‌మాస్టర్ రవాణా విమానంలో తరలించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బ్రిటీష్ హైకమిషన్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం.., అవసరమైన అన్ని మరమ్మతులు, భద్రతా తనిఖీల తర్వాత విమానం తిరిగి సేవలను ప్రారంభిస్తుంది. దీనివల్ల ఇతర విమానాల షెడ్యూల్ నిర్వహణకు ఎటువంటి అంతరాయం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం తిరువనంతపురం విమానాశ్రయంలో ఉన్న ఎఫ్–35బీ ఫైటర్ జెట్‌కు భారీ భద్రత కల్పించామని, సాయుధ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (CISF) సిబ్బంది కాపలాగా ఉన్నారని అధికారులు వెల్లడించారు.

గత నెల ఇండో–యూకే నేవీ విన్యాసాల్లో పాల్గొన్న ఈ ఎఫ్–35బీ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో జూన్ 14న అర్ధరాత్రి దాటిన తర్వాత తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో దీన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. తొలుత ప్రతికూల వాతావరణం, ఇంధన కొరతతో అత్యవసరంగా దించినట్లు వార్తలు వచ్చినా, ఆ తర్వాత యూకే అధికారులు ఫైటర్ జెట్‌లో ఇంజినీరింగ్ సమస్య ఉందని స్పష్టం చేశారు. దీనికి మరమ్మతులు చేయడానికి అదే రోజు రాత్రి ఏడబ్ల్యూ101 మెర్లిన్ హెలికాప్టర్‌లో నిపుణులు వచ్చారు. మరమ్మతులు చేసినా విమానం తిరిగి పనిచేయకపోవడంతో అప్పటి నుంచి ఈ ఫైటర్ జెట్ ఎయిర్‌పోర్టులోనే ఉంది.

## ఇంగ్లాండ్‌కు ఆకాశ్ దీప్ డబుల్ స్ట్రోక్.. 92 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన స్టోక్స్ సేన



**హైదరాబాద్ పెన్ పవర్:** బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతోన్న రెండో టెస్టులో టీమిండియా విజయం దిశగా దూసుకుపోతుంది. 608 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఇంగ్లాండ్ 92 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతూ కష్టాల్లో పడింది. వర్షం కారణంగా రెండో టెస్ట్ చివరి రోజు (ఆదివారం) మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. వర్షం కారణంగా ఐదో రోజు ఆటను 80 ఓవర్లకు కుదించారు మ్యాచ్ అఫిషియల్స్. ఓవర్ నైట్ స్కోర్ 77/3తో ఐదు రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్‌కు ప్రారంభంలోనే షాక్ తగిలింది.

వర్షం పడటంతో పిచ్ బౌలర్లకు సహకరించడంతో టీమిండియా బౌలర్ ఆకాష్ దీప్ చెలరేగిపోయాడు. వరుస ఓవర్లలో వికెట్లు తీసి ఇంగ్లాండ్?ను ఒత్తిడిలోకి నెట్టాడు. క్రీజులో పాతుకుపోయేందుకు ప్రయత్నిస్తోన్న ఓలీ పోప్‌ను 19 ఓవర్ తొలి బంతికే ఔట్ చేశాడు ఆకాష్ దీప్. అద్భుతమైన బంతితో ఓలీ పోప్?ను క్లీన్ బౌల్డ్ చేశాడు. తన తర్వాతి ఓవర్లో మరో వికెట్ తీశాడు ఆకాష్ దీప్. ఫస్ట్ ఇన్నింగ్స్ సెంచరీ హీరో హ్యారీ బ్రూక్?ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దీంతో 23 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. వరుస ఓవర్లలో రెండు వికెట్లు తీసి ఇంగ్లాండ్?కు డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు ఆకాష్ దీప్. ఇంగ్లాండ్ ప్రస్తుతం 5 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. క్రీజులో ఇంగ్లాండ్ రెడ్ బాల్ కెప్టెన్ బెన్ స్టోక్స్ (10), స్మిత్ (18) ఉన్నారు. రెండో టెస్టులో విజయానికి ఇండియాకు ఇంకో 5 వికెట్లు అవసరం కాగా.. అతిథ్య జట్టు 497 రన్స్ చేయాలి. టీమిండియా బౌలర్లు మంచి స్వింగ్?లో ఉండటంతో ఇండియా విజయాన్ని అడ్డుకోవడం ఇంగ్లాండ్?కు దాదాపు కష్టమే.

## గిల్ నాకు స్ఫూర్తి.. డబుల్ సెంచరీ కొడతా: వైభవ్ సూర్యవంశీ



**హైదరాబాద్ పెన్ పవర్:** 14 ఏళ్లకే ఐపీఎల్‌లోకి అడుగు పెట్టి సంచలన ప్రదర్శనతో ఆకట్టుకున్న వైభవ్ సూర్యవంశీ అదే ఫామ్‌ను ఇప్పుడు ఇంగ్లాండ్‌లోనూ కొనసాగిస్తున్నాడు. అండర్ -19 జట్టు తరఫున ఆడుతున్న వైభవ్ ఇంగ్లాండ్‌పై రికార్డు సెంచరీ నమోదు చేశాడు. కేవలం 78 బంతుల్లోనే 143 పరుగులు చేశాడు. అయితే, త్వరలోనే డబుల్ సెంచరీ కొడతానని నమ్మకంగా చెబుతున్నాడు. ఈ విషయంలో తనకు భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్ఫూర్తి అని వైభవ్ తెలిపాడు. "నేను రికార్డు సెంచరీ కొట్టానని అప్పటికి నాకు తెలియదు. మా జట్టు టీమ్ మేనేజర్ అంకిత్ సర్ వచ్చి ఈ విషయం చెప్పారు. 'నువ్వు యూత్ వన్డేల్లో రికార్డు క్రియేట్ చేశావు. కంగ్రాట్స్' అని అన్నప్పుడే తెలిసింది. అయితే త్వరలోనే డబుల్ సెంచరీ కూడా కొట్టేందుకు ప్రయత్నిస్తా. ఈ విషయంలో నాకు గిల్ స్ఫూర్తి. అతడి ఆటను చూశా. శతకం, ద్విశతకం తర్వాత కూడా ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తూనే ఉంటాడు. జట్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఆలోచిస్తుంటాడు. డబుల్ సెంచరీపై నా మైండ్‌లోనూ ఆలోచనలు తిరుగుతూనే ఉంటాయి. నేను సెంచరీ చేశాక 20 ఓవర్లు ఉన్నాయి. దానిని ద్విశతకంగా మారిస్తే బాగుండేది. నేను వందశాతం కాన్ఫిడెంట్‌గా కొట్టిన షాట్ కాదు. అందుకే, ఔటయ్యా. లేకపోతే నేను కూడా గిల్ మాదిరిగా డబుల్ సెంచరీ పూర్తి చేసేవాడిని. ఈ రికార్డు అనంతరం ప్రతి ఒక్కరూ అభినందించడం బాగుంది. అయితే, ఎలాంటి సంబరాలు చేసుకోలేదు. జట్టు విజయం కోసం రాణించడం ఆనందంగా ఉంది. నా కుటుంబ సభ్యులతో మాట్లాడా. తప్పకుండా వచ్చే మ్యాచ్‌లో 200 కొట్టేందుకు ప్రయత్నిస్తా. చివరి ఓవర్ వరకూ క్రీజ్‌లో ఉండేందుకూ ప్రయత్నించి జట్టుకు మరిన్ని పరుగులు అందించేందుకు శ్రమిస్తా" అని వైభవ్ వెల్లడించాడు.

# ధోని.. ఓ జెర్సీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్టుకు ఓ ఇంగ్లిష్ వలంటీర్ టీమ్‌ఇండియా జెర్సీని తీసుకొచ్చాడు. చాలా ప్రత్యేకంగా అందరికీ చూపిస్తూ ఆనందం పొందాడు. గత పదేళ్ల నుంచి అక్కడ ఎప్పుడు మ్యాచ్ జరిగినా అతడు అలానే చేస్తున్నాడు. ఏంటా జెర్సీ ప్రత్యేకత అంటారా? అతడి సేవలకు మెచ్చి భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని దాన్ని బహూకరించాడు. 2014లో టీమ్‌ఇండియా.. ఇంగ్లాండ్‌లో పర్యటించినప్పుడు అప్పటి జట్టు కెప్టెన్‌గా ఉన్న ధోని.. ఇంగ్లాండ్ క్రికెట్ వలంటీర్ ఆండ్రూ సైమ్స్‌కు పుట్టిన రోజు కానుకగా ప్రత్యేకంగా ఆ జెర్సీని పంపించాడు. ఈ సంఘటన జరిగి పదేళ్లు దాటినా సైమ్స్ మాత్రం ధోని కానుకను మర్చిపోలేదు. "ధోని నుంచి అందిన ప్రత్యేక కానుక అది. బర్మింగ్‌హామ్‌లో జరిగిన వన్డే సందర్భంగా డ్రెస్సింగ్ రూమ్ దగ్గరకు నన్ను పిలిచి ఆ జెర్సీని అందజేశాడు. కానీ అందుకు కారణం అంతకుముందు నాటింగ్‌హామ్‌లో జరిగిన వన్డే. వర్షం కారణంగా నాటింగ్‌హామ్‌లో ఆట సాధ్యం కాలేదు. మైదానం నీటితో నిండిపోయింది. భారత ఆటగాళ్లకు ఆహార ఏర్పాట్ల బాధ్యత మాకు అప్పగించారు. ఈ సందర్భంగా ఒక బీసీసీఐ అధికారి ద్వారా త్వరలోనే నా 50వ పుట్టిన రోజు వస్తుందని ధోని తెలుసుకున్నాడు. బర్మింగ్‌హామ్‌లో జరిగిన తర్వాతి వన్డేలో నన్ను పిలిచి జెర్సీ అందజేశాడు" అని సైమ్స్ గుర్తు చేసుకున్నాడు.

# ఉర్ఫీ జావెద్ ని టాలీవుడ్ కి తెస్తున్నారా?



మానస చౌదరి బోల్డ్ అండ్ ఎలిగెంట్ లుక్‌లో స్టన్ చేసింది



ఉర్ఫీ జావెద్ పరిచయం అవసరంలేని పేరు. బాలీవుడ్ లో సినిమాలు చేయలేదు. కానీ సోషల్ మీడియాలో ఎంతో ఫేమస్ . బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ని మించిన ఫాలోయింగ్ ఉర్ఫీ సొంతం అనడంలో ఎలాంటి సందేహం లేదు. వింతైన డిజైనర్ దుస్తుల్లో అందాల ప్రదర్శనలో తానో సంచలనం. డిజైనర్ దుస్తుల్లో రొడ్డెక్కిందంటే? అక్కడ ట్రాపిక్ జామ్ అవ్వాల్సిందే. ఇన్ స్టా హీటెక్కాల్సిందే. డ్యాష్ అండ్ డేరింగ్ గాళ్. తనదారికి అడ్డొస్తే సెలబ్రిటీలనే ఎదురిస్తుంది. నువ్వెంత అంటే నువ్వెంత అంటుంది.ఇలాంటి వివాదాలు అమ్మడి పేరిట చాలానే ఉన్నాయి. శిల్పా శెట్టి భర్త రాజ్ కుంద్రా తో కూడా తగాదాకి దిగిన సంగతి తెలిసిందే. ఇలా ఇంత ఫేమస్ అయినా అమ్మడికి బాలీవుడ్ లో మాత్రం ఇప్పటికీ అవకాశాలు రాలేదు. కొన్ని టీవీ షోలు..వెబ్ సిరీస్ లు చేసింది. సినిమా ఛాన్సలు మాత్రం రాలేదు. ఈ నేపథ్యంలో ఉర్ఫీ ని టాలీవుడ్ కి తీసుకొచ్చే బాధ్యతను ఓ దర్శక, నిర్మాత తీసుకున్నాడుట. ఉర్ఫీని హీరోయిన్ గా పెట్టి సినిమా తీస్తే ఎలా ఉంటుంది? అన్న ఆలోచనతో ముంబై వైపు మళ్లినట్లు సమాచారం.

ఆ దర్శక, నిర్మాత వెనుక మరో దర్శకుడి హస్తం కూడా ఉందిట. సోషల్ మీడియాలో ఉర్ఫీ ఫాలోయింగ్ చూసే ఈ ఛాన్స్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరి ఉర్ఫీని ఎలాంటి పాత్రలో చూపిస్తారో చూడాలి. ఉర్ఫీ కూడా అందాల ప్రదర్శనకు ఏమాత్రం వెనకడుగు వేయదు. ఆఫ్ ది స్క్రీన్ లో నే చిచ్చర పిడుగులా చెలరేగిన బ్యూటీ ఆన్ ది స్క్రీన్ పై ఆగుతుందా? ఆ దర్శక , నిర్మాతలిద్దరు కూడా హీరోయి న్లను అందంగా చూపించడంలో ఎక్స్ పర్ట్ లే.గతంలో కొన్ని బోల్డ్ అటెంప్ట్ లు చేసిన అనుభవం కూడా ఉంది. ఉర్ఫీ ఇమేజ్ కూడా ఈ నయా డైరెక్టర్లకు బాగానే వర్కౌట్ అవుతుంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో? తేలాలి. అలాగే ఈ అవకాశం నిజమే అయితే? ఉర్ఫీ జావెద్ రియాక్షన్ ఎలా ఉంటుంది? అన్నది అంతే ఆసక్తికరం.



ఆశు రెడ్డి బోల్డ్ న్యూ లుక్‌లో గ్లామ్ కోటియన్‌గా మారి పోయింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com